ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 20, మే 2024 16 పేజీలు


## ఇక పంచాయతీ పోరు..



16వ పేజీలో...



# ఖరీఫ్ కార్యాచరణకు కసరత్తు



### రుణమాఫీ అమలుకు చర్యలు

2వ పేజీలో...

- పకడ్బందీగా పంటల బీమా పథకం
- సబ్సిడీపై పచ్చి రొట్ట ఎరువులు
- మట్టి నమూనాల సేకరణకు నిర్ణయం

ఖమ్మం, ప్రభాతవార్త

వానాకాలం పటల సాగులో భాగంగా ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే పలు జిల్లాల్లో ఏఏ పంటలు సాగు చేయాలి, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు శ్రీకారం చుట్టాలి తదితర అంశాలు వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణను సిద్ధం చేశారు. ప్రభుత్వం కూడా రూపొందించిన కార్యాచరణను పకడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ధాన్యం బోనస్‌పై మల్ల గుల్లాలు..!

### లావు రకాలకు ఇవ్వకుంటే వ్యతిరేకత తప్పదు

### బీఆర్ఎస్, సిపిఎం ప్రకటనతో రైతుల్లో చర్చ

ఖమ్మం ప్రభాత వార్త ప్రత్యేక ప్రతినిధి: ధాన్యం క్వింటాకు మద్దతు ధరకు అదనంగా 500రూపాయలు బోనస్ అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. బోనస్ కేవలం సన్నరకం ధాన్యానికి మాత్రమే ఇస్తానని సర్కారు లీకేజీ ఇచ్చింది. దాన్ని గులాబీ పార్టీ వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేసింది. బీజేపి కూడా ఆందోళనలు



8వ పేజీలో...

## నేడు ఉమ్మడి జిల్లాలో కేటీఆర్ పర్యటన



9వ పేజీలో...



16 లో..

## డిస్కో డ్యాన్స్, అదిరిపోయే స్టెప్పులు

### వివాదాస్పదమైన ఎస్పీ రోహిత్ చేష్టలు

### వైరల్ అయిన డిస్కో వీడియో

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

కనిపించే మూడు సింహాలు న్యాయానికి ధర్మానికి... నీతికి ప్రతి రూపాలైతే .... కనిపించని నాలుగో సింహమే రా... పోలీస్ అనేది సినిమాలో డైలాగ్. ఈ డైలాగ్ అత్యంత పాపులర్ అయ్యింది కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎస్పీ బి.రోహిత్ రాజ్ మాత్రం డిస్కో డ్యాన్స్‌లతో అదిరిపోయే స్టెప్పులతో చెవులు ప్రతి ధ్వనించే శబ్దంతో హోరెత్తించి సోషల్ మీడియాలో అదరగొట్టారు. ఈ ఘటన శనివారం పాల్వంచలోని సుగుణ గార్డెన్‌లో చోటు చేసుకుంది. ఫంక్షన్ హాల్‌లో జరిగిన డ్యాన్స్,కచేరీలు, పాటలు, చిందులు సోషల్ మీడియాలో రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ కావడంతో చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉంది. మావోయిస్టులు ఇవి బూటకపు ఎన్నికలు, బూటకపు ప్రజాస్వామ్యం అంటూ లోక్‌సభ ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చారు. పోలీసులు భద్రత నడుమ ఈవిఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. అలాగే ఇతర పోలింగ్ సామాగ్రి, సిబ్బందిని సైతం పోలింగ్ కేంద్రాలకు చేర్చడంలో సఫలీకృతం అయ్యారు. పోలింగ్ అనంతరం అదే రీతిలో స్ట్రాంగ్ రూంలకు మూడంచెల పోలీస్ పహారా నడుమ ఈవిఎం బాక్స్‌లను తరలించారు. కంటిమీద కునుకు లేకుండా అవిశ్రాంతంగా పోలీసులు విధులు నిర్వహించి రాష్ట్ర ఎన్నికల కమీషన్‌చే శభాష్ అనిపించుకున్నారు. అయితే ఇంకా ప్రధాన ఘట్టం అయిన కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కాలేదు. వచ్చే నెల 4న లోక్‌సభ కౌంటింగ్ జరగనుంది. 9వ తేది వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అలాగే ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీస్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల కీలక ఘట్టం ఇంకా ముగియక ముందే ఎస్పీ రోహిత్ రాజ్ తన సిబ్బందితో కలిసి డ్యాన్స్‌లేస్తూ, స్టెప్పులు వేయడం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదస్పదంగా మారింది.

# ఖరీఫ్ కార్యాచరణకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

అధికారులతో నిర్వహించిన కీలక నిర్ణయాలను తీసుకున్నారు. వెంటనే అమలు చేసేలా కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. గత సంవత్సరము తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు సక్రమంగా పండక ఎంతో మంది రైతులు భూములను సాగు చేయలేదు. నిరుపయోగంగా ఉండిపోయాయి. కొందరు రైతులు వ్యవసాయ బావులు, బోర్లు నిర్మాణం చేపట్టినప్పటికి భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో ఆశించిన పంట దిగుబడి రాక నష్టపోయారు. కరువు సమస్య రైతులను వెంటాడింది. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు కురువనున్నాయి. ఋతుపవనాలు కఊడా ఈ నెలాఖరులో ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం చల్లబడుతుంది. వ్యవసాయ భూములు కూడా తడుస్తుండడంతో తేమ పెరుగుతుంది. సకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తే ఈ వానాకాలము రైతులు అదునులో పంటలు సాగు చేసి ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు. ఈ నేపథనయంలోనే ప్రభుత్వం కూడా రైతాంగం సంక్షేమం దృష్ట్యా వానాకాలం కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమైంది. రెండు వర్షాలు గట్టిగా పడితే దుక్కులు దున్నటము రైతులు ప్రారంభిస్తారు. ఆ తర్వాత జీలుగు విత్తనాలను భూముల్లో చల్లుతారు. అనంతరము వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వము పచ్చి రొట్టె ఎరువులను సబ్సిడీపై రైతులకు అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వెంటనే పచ్చి రొట్టె ఎరువులను సబ్సిడీపై అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆయా జిల్లాల్లో రైతులకు అందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పచ్చిరొట్ట ఎరువులు భూముల్లో వేస్తే ఎంతో బలాన్ని ఇస్తుంది. పలు ప్రయోజనాలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం కూడా రైతుల అవసరాన్ని గుర్తించి పచ్చి రొట్టె ఎరువులు సరఫరాకు ముందస్తుగా చర్యలు చేపట్టింది. గత రెండు మూడు సంవత్సరాలుగా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. తప్పనిసరిగా ప్రతి ఏటా భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను రైతులకు తెలియజేయాల్సి ఉంటుంది. భూముల్లో మట్టి నమూనాలను సేకరించడం ద్వారా లోపాలను సరిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుంది. వచ్చిన ఫలితాలను బట్టి రైతులు వ్యవసాయ భూముల్లో ఎరువులను ఏ మోతాదుల్లో వాడాలో తెలుస్తుంది. అందుకే ప్రభుత్వము మట్టి నమూనాలను సేకరించి ఫలితాలను జూన్ నెలాఖరులోగా అందజేయాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఇక మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నారు. అంతేకాకుండా పంటల బీమా పథకాన్ని పకడ్బంధీగా అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన యాసంగి సీజన్లో తీవ్ర వర్షా బావ పరిస్థితుల కారణంగా రైతులు నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకుగాను పంటల బీమా పథకము ఉపయోగపడుతుంది. యాసంగి సీజన్లో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోగా పరిహారం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అకాల వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వరి పంట నష్టం జరగగా వనయవసాయ శాఖ అధికారులతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వము అంచనా వేయించింది. పరిహారం చెల్లించేందుకుగాను మొదటి విడతగా రాష్ట్రంలో 15 కోట్ల రూపాయలు రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన రైతులకు కూడా పరిహారం అందించేందుకు అధికారులు జాబితాలను సిద్ధం చేసి కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పంటల భీమా పథకం అమలుపై అభిప్రాయాలను సేకరించి పకడ్బందీగా అమలు చేసే లక్ష్యంగా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. లోక్సభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు బహిరంగ సభల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తానని హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. తప్పనిసరిగా ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేసి తీరేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో అధికారులు ఆయా జిల్లాల్లో ఎందమంది రైతులు రుణాలు తీసుకున్నారో లెకనకలు తీస్తున్నారు. విధి విధానాలను రూపొందించి అందుకు అనుగుణంగా రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన హామీని నిలుపుకునే దిశగా ప్రభుత్వము చరనయలు చేపట్టింది. ప్రతి సంవత్సరం వేసవిలో రైతులు వరి కోయ్యలకు నిప్పంటిస్తున్నారు. ఫలితంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ భూములకు కూడా నష్టము వాటిల్లుతుంది. రైతులకు ఎన్నిసార్లు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వివరించినప్పటికీ వరి కొయ్యలకు నిప్పంటించటం పరిపాటిగా మారింది. ఈ వేసవిలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కొయ్యలకు నిప్పంటిస్తే జరిగే నష్టాలను తెలియజేయాలని ప్రభుత్వము ఆదేశించింది. రైతులు వినకపోతే అందుకు బాధునయలైన వారికి జరిమానాలను విధించాలని ఆదేశించింది. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. క్లస్టర్ల వారీగా నిర్మించిన రైతు వేదికల్లో సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. పలుచోట్ల వరి కొయ్యలకు నిప్పంటించి అగ్ని ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము ముందస్తుగా చర్యలు తీసుకుంటుంది. ఈ వానాకాలంలో వరి, పత్తి, జొన్న, కంది, పెసర, వేరుశనగ, చెరుకు, మిరప, ఆయిల్ ఫామ్, కూరగాయలు, పండ్ల తోటలు, ఇతర పంటలు సాగు చేసేందుకు పంటల సాగు ప్రణాళికను తయారు చేస్తున్నారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణాన్ని పెంచనున్నారు. విత్తనాల కొరత లేకుండా కూడా రైతులకు అందుబాటులో ఉంచేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఎరువుల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారు. మరో నెల రోజుల్లో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పంటల సాగు సంబంధించి నివేదికలను తయారుచేసి అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపుతున్నారు. ప్రతి సంవత్సరము నకిలీ విత్తనాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తుంది. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వము ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టింది. అయినప్పటికీ నకిలీ విత్తనాల అమ్మకాలు జరుగుతుండడంతో ప్రభుత్వము సీరియస్గా తీసుకుంది. ఎక్కడ కూడా నకిలీ విత్తనాల జాడ కనపడకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సంబంధిత శాఖ అధికారులు గట్టి నిఘా ఉంచి నకిలీ విత్తనాలు అరికట్టేందేకు చర్యలు తీసుకుంటున్నారు. వానాకాలం సాగుపై రైతులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. గత సంవత్సరము రెండు సీజన్లు రైతులకు వలిసి రాక పంట దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలయ్యారు. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తాయని రైతులు రెట్టింపు సంతోషంతో ఉన్నారు. వరుణ దేవుడు కరుణిస్తే రైతుల ఆశలు నెరవేరనున్నాయి. దేశానికి వెన్నుముకైనా రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుది. రైతుబంధు పథకం కింద పైకాన్ని కూడా అందజేసి పంటలు పెట్టబడికి సహకరిస్తుంది. వానా కాలానికి సంబంధించి రైతుబంధు పెట్టబడి సాయం ప్రభుత్వము అందజేస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు. నూనె గింజలకు సంబంధించి రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందో లెక్కలేసి నిర్ణయం తీసుకోనుంది. సాయా, వేరుశనగ, నువ్వులు, ఆముదం పటల సాగుకు విత్తనాలను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. రైతులందరికీ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలా, లేదా కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టి అందుకు లోబడి ఇవ్వాలి అనే అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు చర్చిస్తున్నారు. అందుబాటులో లేని విత్తనాలను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి అయినా ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తుంది.

# మా బాబుకు ప్రాణభిక్ష పెట్టండి

**బ్రెయిన్ ట్యూమర్‌తో పేదజీవి**

**చేతిలో చిల్లి గవ్వ లేక విలవిల**

**అపన్న హస్తం కోసం నిరీక్షణ**

**క్రైం ఖమ్మం, మే 19, ప్రభాతవార్త:**

బతకాలని ఉంది ... బతికించండి... అల్లారు ముద్దుగా పెంచుకున్న పసిప్రాణం కళ్లేదుటే పడుతున్న ఇబ్బందులు చూడలేక తల్లిదండ్రులు అవస్థలు అంతా ఇంతా కాదు. రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబాన్ని ఆర్థిక స్థోమత వెంటాడుతుంది. ఆ కుటుంబంలో పొద్దస్తుమానం కూలి నాలి పనులు చేసుకొని వెల్లదీస్తున్న పూటగడవని పరిస్థితి చేతిలో చిల్లిగవ్వ లేక గిలగిలాడుతున్నారు. వారికి భగవంతుడు ఇచ్చిన రెక్కలు కష్టం తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. పన్నెండేళ్ల నిరుపేద జీవి బ్రెయిన్ టూమర్‌తో బాధపడుతున్నారు.



మా బాబుకు ప్రాణం పోయరాదు ఆపన్నహస్తం కోసం ఆ తల్లిదండ్రులు కనపడిన వారినల్లా చేయి చాచి ఆపన్నహస్తం కోసం నిరీక్షిస్తున్న విషాద గాథ వివరాలు ఇలా ఉన్నాయి. దానవాయిగూడెంకు చెందిన షేక్ ఖాసీమ్ సోందుబేగంల కుమారుడు ఉబేద్ కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యానికి గురయ్యారు. ఖమ్మంలో వైద్యుడు వద్ద చూపించడంతో బ్రెయిన్ ట్యూమర్ అని నిర్ధారించారు. హైద్రాబాద్ తీసుకువెళ్లాలని సూచించిన వైద్యులు ఆ తల్లిదండ్రులు ఏం చేయాలో దిక్కుతోచక నానా తంటాలు పడ్డారు. చివరకు పరపతి ఉన్నదగ్గరల్లా అప్పుచేసి హైద్రాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. బాలుడు వైద్యానికి రూ. 5లక్షలు ఖర్చు అవుతుందని తెలపటంతో తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఆసలే పేద కుటుంబం మరోవైపు అంత డబ్బు ఎక్కడ నుండి తేవాలో అర్ధం కాక కళ్ల ముందే కుమారుడి పరిస్థితిని చూస్తు తల్లడిల్లిపోతున్నారు. మానవత్వం ఉన్న దాతలు ముందుకు వచ్చి ప్రాణపాయ స్థితిలో ఉన్న బాలుడి వైద్యానికి సహాయ సహకారాలు అందించి చేయూత ఇవ్వాలని ప్రాదేయపడుతున్నారు. దాతలు సహాయం చేయాలనుకునే వారు మొబైల్ నెం.9603524949 సమాచారం అందించి అక్కున చేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అలరించిన గాన మాధురి

**ఖమ్మం కల్చరల్, మే 19, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని గాంధీచౌక్ వర్తక సంఘం భవనంలో ఎస్‌కె అంజాద్ పాషా కల్చరల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాన మాధురి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సద్దుర్గా సెల్వాజు డాక్టర్ చంద్రమౌళి గురూజీ సరస్వతి పాల్గొని సినీ గాయని, గాయకులతో కలిసి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయని గాయకులు ఎస్విరమణ, కె.జనార్దన్‌రావు, ఎస్.ప్రకాష్, ఎండి జాఫర్, నాగస్వర్ణశ్రీ, పావని, కృష్ణ శబరి, ఝాన్సీ, ఆకుల గణపతిరాజు, మోహన్ కృష్ణ తదితరులు



పాల్గొన్నారు. దీనిలో భాగంగా అలనాటి మదుర గీతాలను మొట్టమొదటి సారిగా తెలుగు, హిందీ సినీ మధుర గీతాలు ఆలపించారు.



# ఘనంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

**కార్పొరేషన్, మే 19, ప్రభాతవార్త:**

నగరంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా సాయి గణేష్‌నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు రాయపూడి ఫణిరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఊరేగింపు, భజన, పూజకార్యక్రమాలు అవదానులు వెంకటప్పయ్య ద్వారా అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, గెస్ట్ హోనర్ నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణ, రిజియన్ చైర్మన్ వుటూరి లక్ష్మి నరసింహారావు, ఐపిసి మెంబర్ రాయల ఈశ్వరి, క్లబ్ అధ్యక్షులు రాయపూడి ఫణిరాజ్‌కుమార్, సెక్రటరీ బిజ్జాల విశ్వనాధం, కోశాధికారి డోగుపర్తి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తెలుకుంట్ల శ్రీనివాస్, క్లబ్ పిఆర్‌వో గన్నవరపు శ్రీనివాస్, ఓంకార్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్I ప్రిలిమ్స్ నమూనా పరీక్షలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, మే 19, ప్రభాతవార్త**

బిసి స్టడీ సర్కిల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమ్స్ 10 నమూనా పరీక్షలు నిర్వహిస్తుంది. ఈనెల 20,22,24,25, 27, 29, 31, జూన్ 01, 03 తేదీల్లో గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు హాజరు కావాలని ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఆప్లై కానివారు నేరుగా టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1కు ఆప్లై చేసిన ఆప్లికేషన్ కాపీని తీసుకుని ఉదయం 9గంటల వరకు బిసి స్టడి సర్కిల్, ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్, బైపాస్ రోడ్డు వద్దకు వచ్చి మీ వివరాలు సమర్పించి హాల్ టిక్కెట్ పొందాలని, మరిన్ని వివరాలకు 9059793456, 9666436042, 9652161850 నెంబర్లలో సంప్రదించాలని డైరెక్టర్ తెలిపారు.

# ర్యాంకు తక్కువ వచ్చిందని....!! ఎంసెట్ విద్యార్థిని ఆత్మహత్య

## - జీవితంపై మనస్థాపం చెంది -ఇంట్లో ఉరివేసుకొని బలి-వివిపాలెంలో విషాద ఘటన

**రఘునాథపాలెం, మే19, ప్రభాతవార్త:** రెక్కాడితే డొక్కాడని ఆ కుటుంబం కాయకష్టం చేసుకొని తన కూతురిని ఉన్నత చదువులు చదివించాలని కన్నకలలు అడిఆశలు అయ్యాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్నపేగు కన్న తల్లిదండ్రుల కళ్లేదుటే బలి కావడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అయ్యారు. చేతికందిన కూతురు మట్టిపాలు కావడంతో ఆ ఇంట్లో విషాద ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులకు లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం పోలీసుల కథనం ప్రకారం వి వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పల్లగాని మేఘన (19) ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణులు సాధించింది. హైద్రాబాద్‌లో ఎంసెట్ కోచింగ్ తీసుకొని ఎంసెట్ ఎంటెన్స్ పరీక్షకు హాజరై పరీక్ష వ్రాసింది. పరీక్ష ఫలితాలు విడుదల కావడంతో అందులో తనకు ర్యాంకు తక్కువగా వచ్చిందని జీవితంపై మనస్థాపం చెంది ఇంట్లో ఉరివేసుకుని తన నిండు జీవితాన్ని బలి తీసుకుంది. తల్లిదండ్రులు వరండాలో నిద్రిస్తుండగా తన కూతురు బెడ్‌రూమ్‌లోకి వెళ్లి విశ్రాంతి తీసుకుంటుందని భావించిన తల్లిదండ్రులు తెల్లవారేసరికి ఆమె విగత జీవిగా మారడంతో మృతదేహన్ని చూసిన కుటుంబ సభ్యులు పరిస్థితి హృదయ విదారకరంగా ఉంది. తెల్లవారు జామున 5గంటలకు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని వేలాడుతున్న మేఘనను వెంటనే క్రిందకు దించి సమీపంలో ఉన్న ప్రైవేట్ వైద్యులను పిలిపించి చూడగా అప్పటికే మృతి చెందింది. తన కూతురు ఎంసెట్ ర్యాంకు తక్కువగా రావడంతో ఆరోగ్యం సరిగ్గా లేనందు వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని మరణంపై ఎటువంటి అనుమానం లేదని మృతురాలు తండ్రి శ్రీను పోలీసుల ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఫిర్యాదు చేస్తున్నారు.

# డాన్స్ స్టెప్పులతో అదరగొట్టిన జిల్లా ఎస్పీ...

## - సిబ్బందితో కలిసి చిల్ అయిన రోహిత్‌రాజు...

**పాల్వంచ క్రైం, మే 19 - ప్రభాతవార్త:** ఎప్పుడు విధినిర్వహణలో బిజీబిజీగా ఉండే జిల్లా ఎస్పీ మరోసారి తన డాన్స్ స్టెప్పులతో అదరగొట్టారు. మావోయిస్టు ప్రభావిత



ప్రాంతమైన ఏజెన్సీ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల



బందోబస్తును విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఆదివారం పాల్వంచలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గెట్‌టు గెదర్ నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పోలీసు సిబ్బందితో కలిసి సరదాగా డాన్స్ చేసి అలరించారు. ఎస్పీ సైతం తమతో పాటు డాన్స్ చేసేందుకు కాలు కదపడంతో సిబ్బంది అంతా చిల్ అయ్యారు. ఎప్పుడువిధి నిర్వహణలో సీరియస్‌గా ఉండే తమ బాస్ కొద్దిసేపు అందరితో కలిసి సంతోషంగా గడపటంతో సిబ్బంది అంతా కుషి అయ్యారు. డ్యూటీలో తనదైన పనితీరుతో వ్యవహరించే ఎస్పీ కాలేజీ డేస్ నుంచే డాన్స్ లోనూ ఇరగదీసేవారట. గతంలోనూ ఆయన చేసిన డాన్స్ వీడియో ఇప్పటికీ సోషల్ మీడియా చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అంటే ఆదేశించే వారు మాత్రమే కాదు... సిబ్బందితో కలిసి ఉండే



వారు కూడా అని నిరూపించారంటూ పోలీసు అధికారులు, సిబ్బంది చెప్పుకుంటున్నారు.

# ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య

**మరిపెడ,మే19,ప్రభాతవార్త** పీడిత ప్రజల ఆశాజ్యోతి, దక్షిణభారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిస్వార్థంగా పార్టీకోసం పనిచేసిన ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపియం నేత నందిపాటి వెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని అబ్బాయిపాలెం, గుండెపుడి, ఎల్లంపేట తదితర గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కొరకు తానకు వారసత్వంగా వచ్చిన 100ఎకరాలను వ్యవసాయ బూమిని పంచారన్నారు. రైతులకోసం అనేక పోరాటాలు చేసి దున్నేవాడికి భూమి, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చెల్లించాలని సైకిల్‌పై



గ్రామగ్రామాన తిరుగుతూ ధరఖాస్తులు స్వీకరించి అసెంబ్లీ, చట్టసభల్లో పోరాటాలు చేసి అనేక జీవోలు తీసుకొచ్చారన్నారు. తెలంగాణ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బందగి, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులతో కలసి వీరతెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, కెవిపిఎస్, సిపియం నాయకులు ఉప్పలయ్య, వీరస్వామి, లచ్చయ్య, చిన్నఉపేందర్, రాజు, వెంకన్న, వీరన్న, అశోక్, సోమన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడి చెరువు చెక్కలను పునరుద్దరించాలి

**చిన్నగూడూరు,మే19,ప్రభాతవార్త** మండలకేంద్రంలోని తుమ్మిడి చెరువు అలుగు షట్టర్స్ మరామత్తుల కోసం ప్రభుత్వ అధికారులు కొద్దిరోజుల క్రితం తొలగించారుకాని నేటి వరకు ఆ షెట్టర్స్ బిగించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతుందని వెంటనే మరామత్తులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి

**నెల్లికుదురు, మే 19, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు మాట్లాడుతూ....అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం చిన్న వయస్సులోనే జైలు జీవితం గడిపి,ప్రజా సేవలో ఉన్న గొప్ప పార్లమెంటేరియన్‌గా,వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ప్రఖ్యాతి పొందారన్నారు.పీడిత ప్రజలు,అనగారిన వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం మార్క్సిజమే సరైనదిగా నమ్మి ఉన్నత అశాయాల కోసం నిరంతరం శ్రమించిన శ్రమజీవుల పక్షపాతి కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. బాణాల యాకన్న,ఐలు గణేష్,బాబు గౌడ్,గుగులోతు శ్రీనివాస్, వెంకన్న, మోహాన్,శోభన్,చాంన్ల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దంతాలపల్లి, మే 19, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006..2007 విద్యా సంవత్సరం విద్యనభ్యసించిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.కార్యక్రమంలో బాగంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువును శాలువాలతో నన్మానించారు.అనంతరం వేదిక పలువురు సహోదర పూర్వ విద్యార్ధిని,విద్యార్థులు మాట్లాడుతూ...తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు.దాదాపు 18సంవత్సరాల తరువాత స్నేహితులందరూ ఒకచోట చేరడంతో వారి ఆనందానికి అంతులేదు,పాఠశాల జ్ఞాపకాలను అనుభవాలను చెప్పుకుంటూ రోజంతా గడిపారు. పాఠశాల ఎచ్‌ఎం వేణుమాదవ్ రెడ్డి,నర్సింహారెడ్డి,బివి రావు,అలువాల రవి ,సుధాకర్, కర్ణాసాగర్,అనంత లక్ష్మి పూర్వ విద్యార్థులు ఎస్‌కె నమాజ్, బి రవి,నగేష్,పంతం వెంకటలక్ష్మి, స్రవంతి,సుజాత,మహేశ్వరీ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మప్రచార సభ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసచారి

**బయ్యారం,మే19,ప్రభాతవార్త**



మండలానికి చెందిన బండికట్ల శ్రీనివాసచారి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార జిల్లా కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ప్రత్యేక అధికారిగా తమిళనాడుకు చెందిన పి.వెంకటేషన్ వ్యవహరించగా ఎన్నికల అబ్జర్వర్‌గా కోటేశ్వర్‌రావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యదర్శి పుల్లంరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బయ్యారం నుండి వంగ రవి, మధుకర్‌రెడ్డి, రాజేష్, వీరారెడ్డి, రాము, సాయి, ప్రవీన్ తదతరులు పాల్గొన్నారు.




## బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ వరంల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం భద్రాచలంలో ఉదయం 6 గంటలకు కాలేజీ గ్రౌండ్‌లోని వాకర్స్‌తో కలిసి కరపత్రములను, స్టిక్కర్లను ఇచ్చి, తమ అమ్యూలమైన ఓటును బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణంలోని డాక్టర్స్‌ని, లాయర్స్‌ని, రిటైర్మెంట్ ఉద్యోగస్తులను కలిసి, మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి అంకరాశి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, రాష్ట్ర పార్టీ నియమించిన నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రం కామేష్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి రూ.20వేలు ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకకు చెందిన వైద్య విద్యార్థిని పసుపులేటి అమృత సాయికి రూ.20వేలు భద్రాచలంకు చెందిన శ్రీకృష్ణదేవరాయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.రాజశేఖర్, సభ్యులు తాళ్లపూడి రాము, కొండిశెట్టి బుజ్జి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రాజశేఖర్, తాళ్లపూడి రాము, కొండిశెట్టి బుజ్జి పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం: బత్తుల వెంకటేశ్వర్లు

సారపాక ప్రభాతవార్త:

సుందరయ్య 39వ వర్ధంతి బూర్గంపహాడ్ మండల పరిధిలో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య ఆశయాలని ముందకు తీసుకుపోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సుందరయ్య నగర్, బూర్గంపహాడ్, సారపాక ఇతర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేస్తూ పార్టీ కార్యాలయంలో సుందరయ్య పటానికి పూలదండ వేసి జోహార్లు అర్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య, శ్యామల అజయ్ కుమార్, కొమ్రరాజు సత్యనారాయణ, చందర్‌రావు, ఎస్‌కె.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## మొదటి ప్రాధాన్యత ఓటుతోని విద్యావంతులందరూ తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**-ప్రశ్నించే గొంతుక చట్టసభల్లో ఉండాలి**

**-ప్రముఖ అడ్వకేట్ సతీష్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



చదువుకున్న విద్యావంతులందరూ, నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్)ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రముఖ అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు భజన సతీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశ్నించే గొంతుక చట్టసభల్లో ఉంటే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యావంతులు ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వరంగల్ జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ ఓటర్లందరూ ఐక్యతను చాటుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులల పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అలుపెరగని, పోరాటం చేసిన వారిలో తీన్మార్ మల్లన్న ఒకరని కొనియాడారు. ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలియజేశారు.

## విజ్ఞాన్ విద్యాలయంలో 145 మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణ

చర్ల ప్రభాతవార్త:



విద్యార్థులకు జీవితకాలం ఉపయోగపడే విధంగా రాహుల్ విజ్ఞాన్ విద్యాల యంలో 145 మందికి ఉచిత కంప్యూటర్ శిక్షణను చైర్మన్ డాక్టర్ డీఎన్.కుమార్ ఏర్పాటు చేశారు. దిగ్విజయంగా వేసవి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ముగిసాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పుర ప్రముఖులు ఎస్‌కే.షాజహాన్, నీలి నందు, నీలి ప్రకాష్, ప్రవీణ్ బాబు, తోటమల్ల రమణమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లోన్ల బీజేపీ ఎమ్మెలల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి కు మొదటి ప్రాధాన్యత ఓటు అంకె రాసి గెలిపించాలని కోరుతూ దుమ్ముగూడెం మండలంలో లక్ష్మీనగరం, ములకపాడు, అచ్యుతాపురం, నడికుడి గ్రామాలలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ కుంజా ధర్మ, నాయకులు జెట్టి వెంకటరాజు, ఆపక శ్రీనివాస్, కారం చిన్నయ్య, తెల్లం చలపతి, కాక రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో దరఖాస్తు ఆహ్వానం

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త



2024-25వ విద్యా సంవత్సరంనకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల బాలకలు మూడుచెక్కపల్లి(నర్సంపేటలో)లో ఎంపిసి, బిపిసీ గ్రూపులలో సీట్లకు గిరిజన, గిరిజనేతర బాలికల నుండి కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు ప్రాంతీయ సమన్వాధికారి డీఎస్. వెంకన్న ఒక ప్రకటణలో తెలిపారు. అన్ని ఒరిజనల్ పత్రాలతో పాటు ఒకసెట్ జిరాక్స్, 4 పాస్‌ఫోటోలతో వచ్చి అడ్మీషన్ పొందాలని అదనపు సమాచారం కోసం 9959844741, 7382706945 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌పై విచారణ చేయడంపై హర్షం

నర్సంపేట, మే 19, ప్రభాతవార్త



కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌పై విచారణ చేయడంపై ఏబీఎస్‌ఎఫ్ కార్యదర్శి బొట్ల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఏబీఎస్‌ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌పై గత మూడు నెలల క్రితం అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని విద్యా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు,రిలే నిరాహార దీక్షలు చేసి, యూనివర్సిటీ పరిధిలో పిహెచ్‌డి, కాంట్రాక్ట్ లెక్చర్స్ బదిలీలు, అభివృద్ధి విషయంలో, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్లకు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేశం స్పందించి విచారణకు ఆదేశాలు జారీ చేసినందుకు ఏబీఎస్‌ఎఫ్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సుమన్, రవి, వినయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్‌మల్లన్నను గెలిపించండి

నెక్కొండ, మే 19, ప్రభాతవార్త



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్నను అధికా మెజార్టీ తో గెలిపించాలని పట్ట భద్రులకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎపనపటికప్పుడు ప్రజల ముందుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి లాక్‌డౌన్ సమయంలో తన వంతు సహాయంగా తన టీంతో నిరుపేదలకు అండగా నిలిచి రెండు సార్లు ఓటమి చెందిన చెక్కు చెదరని ధైర్యంతో గత బిఆర్‌ఎస్, బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ప్రజలకు అండగా నిలిచాడన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్టాల్స్‌పై చర్యలు

**-వార్త కథనానికి స్పందన**

ప్రభాతవార్త-బాలసముద్రం:

శుక్రవారం నాడు హన్మకొండ బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆర్టీసి స్టాల్స్ అని వార్త కథనానికి స్పందించిన ఆర్టీసి అధికారులు హుటాహుటిన నిబంధన విరుద్ధంగా నడుపుతున్న హోటల్స్ యజమానిపై చర్య తీసుకున్నారు. స్వాక్షాత్తు రీజినల్ మేనేజర్ కార్యాలయం కింద ఆర్టీసి వారు లీజుకు ఇచ్చిన



స్థలం కంటే అధిక స్థలంలో హోటల్స్ నడుపుతున్న హోటల్ యజమానినపై చర్య తీఉకొని ఆక్రమించిన స్థలాన్ని వెంటనే తొలగించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వాటర్ బాటిల్స్ అమ్ముతున్న స్టాల్స్ యాజమాన్యాలపై కూడా చర్య తీసుకున్నారు. హోటల్ యజమాని అధిక స్థలం కోసం అప్లికేషన్ పెట్టుకున్నాడని అది పరిశీలనలో ఉందని అధికారులు తెలియజేశారు. కానీ ఎటువంటి అనుమతి లేకుండానే అధిక స్థలాన్ని వాడడం గమనించిన వార్త కథనానికి స్పందించిన హోటల్ యజమానిపై చర్య తీసుకొని ఇచ్చిన స్థలంలోనే హోటల్ నడిపే విధంగా చర్యలు తీసుకున్నారు.

# ఆర్‌ఓబికి మెట్లు సౌకర్యం లేక ఇక్కట్లు

## -ప్రమాదాలకు నిలయంగా కూడలి మార్గం-కూడలిలో రింగ్ ఏర్పాటు చేయాలని వినతి





బోనకల్, మే 19, ప్రభాతవార్త

బోనకల్ రైల్వే గేటు వలన గంటల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయని, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను పరిష్కరించేందుకుగాను నాడు 2008 ఈ రైల్వే గేటు మీదుగా ఆర్‌ఓబి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 24 కోట్ల వ్యయంతో 2011 సంవత్సరం నాటికి ఆర్‌ఓబిని పూర్తి చేసి ప్రయాణీకులకు ఉపయోగంలోకి తీసుకొచ్చారు. కాని ఆర్‌ఓబిపై వేసిన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగ్గా పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అది నిజమే అన్నట్లుగా రోడ్డుపై గుంతలు ఏర్పడి చువ్వలు బయట పడ్డాయి. దీనికి తోడు ఆర్‌ఓబిపై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనందున వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

**ఆర్‌ఓబికి మెట్ల నిర్మాణం లేదాయే..**

ఆర్‌ఓబిపై మెట్లు ఏర్పాటు చేయనందున రైల్వేట్రాక్ దాటి వెళ్లాల్సి రావడంతో ఆ సమయంలో రాకపోకల వలన ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. రైల్వే ట్రాక్‌కి రెండువైపులా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలతో పాటు వ్యాపార సముదాయాలు విస్తరించి ఉండడంతో నిత్యం తమ పనుల కొరకు రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగించడం నిత్యకృత్యంగా మారింది. ఆర్‌ఓబికి ఆనాడే మెట్లు ఏర్పాటు చేసి ఉంటే రైల్వేట్రాక్ దాటి వెళ్లాల్సిన పని ఉండేది కాదు. కాని తప్పని సరి పరిస్థితి కావడంతో ప్రమాదం అని తెలిసినా అవసరాల కోసం ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఈ ఆర్‌ఓబికి ఇరువైపులా మెట్ల నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సినిమా హాల్ కూడలిలో రింగ్ ఏర్పాటు చేయాలి**

అదేవిధంగా ఆర్‌ఓబి ప్రారంభంలో సినిమా హాల్ కూడలి వద్ద రెండు సర్వీస్ రోడ్లు, బోనకల్ టు ఆళ్లపాడు రోడ్డు మార్గంలో వెళ్లే వాహనాలన్ని సినిమా హాల్ ఎదుట కూడలిలో ఒకేచోట కలుస్తుండడంతో పలు ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ రింగ్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆర్‌ఓబికి మెట్లు, లైటింగ్ సౌకర్యంతో పాటు కూడలి వద్ద రింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన మహనీయుడు సుందరయ్య



బోనకల్, మే 19, ప్రభాతవార్త

సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన మహనీయుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కమ్యూనిస్టు ఎలా ఉండాలో ఎలాంటి పాత్ర నిర్వహించాలో సుందరయ్య చేసి చూపించారన్నారు. ఆయన జీవితం ఒక పాఠం, ఇప్పటికీ బోధిస్తూనే ఉంటుందన్నారు. తన జీవితాంతం వరకు కమ్యూనిస్టు ఆచరణతో ఉండడం ఆయన సొంతం అన్నారు. పురుషాధిక్యతను ప్రశ్నించడం తన కుటుంబం నుంచే ఆయన ప్రారంభించారన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ అభివృద్ధితో పాటు మహిలను వ్యాపార వస్తువుగా చూసే ధోరణి పెరగడం పట్ల సుందరయ్య ఆందోళన వ్యక్తం చేశారన్నారు. సమాజ మార్పు కోసం సాగే పోరాటంలో తన కార్మిక వర్గ నాయకత్వ పాత్రను ఆయన నొక్కి చెప్పారన్నారు. కార్మిక ఉద్యమంలో ఇపుడు ఆ లోటు స్పష్టంగా అనుభవంలోకి వచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయకుండా ఏ పని సుందరయ్య చేసేవారు కాదన్నారు. సుందరయ్య చూపిన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అదే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యు గుగులోతు పంతు, పెద్దపోలు కోటేశ్వరరావు, గుగులోత్ నరేష్, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, పెద్దబీరవల్లి మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు మచ్చా గురవయ్య, ఏనుపోగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికురాలికి ఆర్థిక సాయం

చిట్యాల,మే 18,ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీలో పనిచేస్తూ ఇటీవల తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికురాలు జిట్టా మణెమ్మను ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ పరామర్శించారు.మణెమ్మ కుటుంబ సభ్యులకు సంజయ్ దాస్‌గౌడ్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు పల్లె వెంకన్నగౌడ్, చికిలంమెట్ల అశోక్, పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దయ్యను పరామర్శించిన దైద రవీందర్

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి ఇద్దయ్యను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈమేరకు ఆదివారం ఆయన పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెరుకు యాదగిరితో కలిసి మేడి ఇద్దయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాగా మేడి ఇద్దయ్యకు ప్రమాదం జరిగిన రోజున దైద రవీందర్ అటుగా వెళ్తుండగా తన కారును ఆపి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన విషయం విదితమే. ఇద్దయ్యను పరామర్శించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పందెనపల్లి మాజీ రెఫరెండ్ సర్పంచి గద్దపాటి దానయ్య, నర్సింగ్ దుర్గయ్యగౌడ్, అంతటి గోపాల్‌గౌడ్,అంతటి శ్రీనివాస్, మేడి విజయ్, సతీష్, యూసుఫ్, నక్షత్ తదితరులు ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నిరుద్యోగుల గొంతుక రాకేష్‌రెడ్డి



నల్లబెల్లి, మే 19, ప్రభాతవార్త

ప్రశ్నించే తత్వం ప్రతి సమస్య పరిష్కారానికి దిక్సూచి అయినటువంటి వరంగల్ నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అనుముల రాకేష్‌రెడ్డి అని ప్రతి నిరుద్యోగి గొంతుక అని మాజీ ఎంపిపి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని ఆదివారం నందిగామ రేలకుంట, రంగాపురం, ముచ్చింపుల, దస్తగిరిపల్లి, బోల్లోనిపల్లి, అరువయ్యపల్లి, శనిగరం గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడే వ్యక్తిని ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వ్యక్తిని గుర్తించి ఓటు వేయడం మనందరి బాధ్యతన్నారు. రాభోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుముల రాకేష్‌రెడ్డిని బలపర్చి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, పట్టభద్రుల బిఆర్ఎస్ మండల ఇంచార్జి బొట్ల పవన్, క్లస్టర్ బాధ్యులు గండె శ్రీనివాస్‌గుప్తా, కోటిలింగాచారి మోహన్‌రెడ్డి, రమేష్, రాజు, బట్టు సాంబయ్య, మేగం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ఆక్రమిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు



చెన్నారావుపేట, మే 19, ప్రభాతవార్త

ప్రభుత్వం వేసిన సీసీ రోడ్డును ఆక్రమిస్తున్నారంటూ మండలంలోని పాపయ్యపేట గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సీడీఎఫ్ నిధులతో ఇండ్ల యాకయ్య ఇంటి నుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(యానాదుల కాలనీ) వరకు గతంలో రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. అట్టి రోడ్డును కొంత మంది వ్యక్తులు సొంతానికి వాడుకుంటున్నారన్నారు. నిబంధనల ప్రకారం అట్టి సీసీ రోడ్డు 12 ఫీట్ల వెడల్పు ఉందన్నారు. అక్కడి నుండే మిషన్ భగీరథ పైప్‌లైన్ సైతం వేశారన్నారు. అలాంటిది రోడ్డుకు చెంతనే ఉన్న కొంత మంది వ్యక్తులు రోడ్డుపై ఇసుక, కంకర, సిమెంట్ ఇటుకలు వేశారన్నారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే స్థానికులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## అనుమానాస్పదస్థితిలో శవం లభ్యం

కట్టంగూర్, మే 19,ప్రభాతవార్త

అనుమానాస్పదస్థితిలో శవం లభ్యమైన సంఘటన హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని చెట్లవారిపురంనకు చెందిన కొల్లూరి రాజవర్ధన్(35) శనివారం ఉదయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు గూడ్స్ వాహనంలో ఇంటి సామాన్ల లోడ్‌ను తీసుకువెళ్లాడు. సామాన్లు దిగుమతి చేసిన అనంతరం విజయవాడకు తిరిగు ప్రయాణం అయ్యాడు. శనివారం రాత్రి మండలంలోని ఎరసానిగూడెం స్టేజ్ వద్ద మృతిచెంది ఉండటాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు.

# కాల్వలు తీశారు... చెత్తకుప్పలు మరిచారు

- 30వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా

కొత్తగూడెం అర్బన్, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని 30వ వార్డు మధురబస్తీ శ్రీరామ్ మెస్ లైన్‌లో కాలువలు తీసి రోజులు గడుస్తున్నా ఇండ్ల ముందు వేసిన చెత్త కుప్పలను తీయడం మరిచారని, ప్రజలకు నిత్యం





మంచినీటిని అందించడంలో విఫలం అవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం మధురబస్తీలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎన్నికలు రాగానే డబ్బుల కోసం పార్టీలు మారడంలో ఉన్న శ్రద్ధ వార్డుల్లో పారిశుధ్య సమస్యల పరిష్కారంలో లేదని విమర్శించారు. కొంతమంది ప్రజాప్రతినిధుల రాజకీయ పార్టీల నాయకులు వార్డులో పనిచేయాల్సిన పారిశుధ్య కార్మికులతో ఇండ్లలో పనులు చేపించుకుంటున్నారని తద్వారా వార్డులో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, పేదలకు ఖాళీ స్థలాల పంపిణీలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన



కమీషన్లు దండుకొని అర్హత లేని వారికి సంక్షేమ పథకాలు వచ్చేలా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శంకర్, దాసరి ధన్‌సింగ్, జైసింగ్, నరేష్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సుందరయ్య జీవితం ఆదర్శం



చంద్రుగొండ, మే 19 - ప్రభాతవార్త:

పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐఎంఎల్ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే ప్రతీ కార్యకర్త అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొంది ఉండాలన్నారు. అప్పుడే మనం ప్రజల కష్టసుఖాలను తీర్చగలమన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు వెళ్లేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిన్ని వేణు, రాయి రాజా, రామడుగు వెంకటాచారి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గోగుల తిరుపతయ్య, సభ్యులు దాసరి సీతారాములు, మహిళా సంఘం నాయకులు చైతన్ బేగం, అబ్దుల్ రెహమాన్, పోట్లూ భద్రరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల ఉమ్మడి పంచాయతీ నుంచి సీపీఐలో చేరికలు



లక్ష్మీదేవిపల్లి, మే 19 - ప్రభాతవార్త:

మండలంలోని రేగళ్ల ఉమ్మడి పంచాయతీ నుంచి సీపీఐలో చేరికలు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రేగళ్ల ఉమ్మడి పంచాయతీకి చెందిన మలకం కృష్ణయ్య,సారబోయిన రాంబాబు,చిట్టూరి శ్రావణ్‌కుమార్, వినోద్, బిక్షపతి, ముక్కెర లక్ష్మయ్య, పారిపర్తి అశోక్, బొమ్మ ప్రసాద్, యాకూబ్, కంబాలపల్లి రవి, మరో 50 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన మాదిగ జేఏసీ నాయకులు



కొత్తగూడెం టౌన్, మే 19 - ప్రభాతవార్త:

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు వినతి పత్రాన్ని అందించారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి అధ్యక్షతన అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం జరగబోయే మంత్రివర్గ క్యాబినేట్ మీటింగ్‌లో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ చంద్రశేఖర్, సిద్దెల తిరుమలరావులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



కొత్తగూడెం, మే 19 - ప్రభాతవార్త:

కొత్తగూడెం, ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నియోజకవర్గ కో ఆర్డినేటర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్‌కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. నియోజకవర్గ కో ఆర్డినేటర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ... సీపీఐ, సీపీఎం, టీజేఎస్, ఇతర ప్రజా సంఘాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారని, ఈ నెల 27వ తేదీన జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించిన విధంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, తోట దేవీప్రసన్న, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణరెడ్డి, వెంకటేష్, కనకరాజు, సుందర్‌లాల్ కోరి, వాసిరెడ్డి మురళి, చింతలపూడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



రుద్రంపూర్, మే 19 - ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మ ల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు చేతి గుర్తుపై ఓటు వేసి గెలి పించాలని కోరారు. భీముడు, గోపు కుమారస్వామి, ఎండీ సత్తార్ పాషా, విష్ణువరెడ్డి, శ్రీనివాస్, సీడీ రమేష్, అస్లాం, పాషా, మల్లేష్, విజయ్, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, మే 19 - ప్రభాతవార్త:

చుంచుపల్లి 11కేవీ ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని, సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. రామాంజనేయ కాలనీ, రాంనగర్, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సీనియర్ క్రీడాకారుడు కరుణకుమార్ మృతికి ఎమ్మెల్యే సంతాపం



చుంచుపల్లి, మే 19 - ప్రభాతవార్త:

స్థానిక విద్యానగర్‌లో ప్రముఖ ఫుట్‌బాల్ ప్లేయర్ పీవీఎస్ కరుణకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## నర్సయ్య ఆశయాల సాధనకు పునరంకితం కావాలి




రుద్రంపూర్, మే 19 - ప్రభాతవార్త:

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం తుదిశ్వాస వరకు పరితపించిన బందెల నర్సయ్య అన్ని వర్గాలకు ఆత్మీయ నేతగా చిరస్థాయిగా నిలిచిపోతాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, వర్కర్స్ యూనియన్ సీనియర్ నేత బందెల నర్సయ్య సంతాప సభ ఆదివారం రుద్రంపూర్‌లోని ఆయన స్వగృహం వద్ద జరిగింది. తొలుత సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు బందెలకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్కర్స్ యూనియన్ దివంగత నేత యూనియన్ కొమరయ్య అనుచరుడిగా సింగరేణి కార్మిక వర్గానికి ఎనలేని సేవలందించారని, సీపీఐ, ప్రజా సంఘాల బాధ్యుతడిగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారించిన ఘనత బందెలకు దక్కుతుందన్నారు. ప్రజా, కార్మిక ఉద్యమాల్లో మరుకైన పాత్ర నిర్వహించే సాయిలును కోల్పోవడం, ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, మారుపాక అనీల్, లక్ష్మణ్, సుధాకర్, సీతారామయ్య, రాజ్‌కుమార్, ముత్యాల విశ్వనాథం, సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ మాత పుట్టినరోజు వేడుకలు




పాల్వంచ, మే 19 - ప్రభాతవార్త:
ఆర్యవైశ్యుల కులదైవం అయిన వాసవీ మాత పుట్టినరోజు



సందర్భంగా స్థానిక బొల్లోరుగూడెంలోని లలితా కామేశ్వరి ఆలయంలో వాసవీమాత అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు, అష్టోత్తరములు జరిపించారు. తదుపరి వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా జిల్లా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆరినడనేటర్ తాటికొండ సురేష్, దారా నరసింహారావు, పెండ్యాల సతీష్, గూడెపు శ్రీనివాస్, రమ్య, దుర్గా, మాలె రాజేష్‌లు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్తగూడెం రాక

### - విలేకరుల సమావేశంలో వనమా



కొత్తగూడెం, మే 19 - ప్రభాతవార్త:
ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసునతన్న రాకేష్‌రెడ్డిని విజయాన్ని ఎవరూ ఆపరేటరని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం నిర్వహించేందుకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వస్తున్నారని అన్నారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో పట్టభ్రుదులతో సమావేశం నిర్వహించను న్నారన్నారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో పట్టభద్రులతో సమావేశం నిర్వహించనున్నారన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, మున్సిపల్ వైస్ చైర్మన్ వేలునపల దామోదర్, కౌన్సిలర్లు బండి నరసింహారావు, వేముల ప్రసాద్‌బాబు, అంబుల వేణుగోపాల్, కొట్టి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## నలుగురిపై కేసు నమోదు

పాల్వంచ క్రైం, మే 19 - ప్రభాతవార్త:
అదనపు కట్నం తేవాలని, లేకపోతే ఇంట్లో ఉంచమని పెళ్లైన నెలరోజుల నుంచి వేదిస్తున్న విషయంలో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పాల్వంచ ప్రభాత్‌నగర్‌కు చెందిన వైష్ణవికి 2023లో మణుగూరుకు చెందిన రవిచంద్రారెడ్డితో వివాహం జరిగింది. పెళ్లి జరిగిన నెల రోజుల తర్వాత నుంచి అదనపు కట్నం తేవాలని భర్త, అత్త మామలు, ఆడపడుచు తరచూ గొడవలు పెట్టి తిట్టి కొట్టే వారు. అయితే వారికి 10.4.2024న పాప పుట్టింది. పుట్టింటికి వచ్చిన వైష్ణవి ప్రభాత్‌నగర్‌లో తన పుట్టింట్లో పాపకు బారసాల చేశారు. ఈ వేడుకకు వచ్చిన భర్త, అత్తమామలు గొడవ పెట్టుకొని వెళ్లిపోయారు. మరలా మరుసటి రోజు రవిచంద్రారెడ్డి గొడవ పడి తన మామకొట్టి కత్తితో దాడి చేశాడు. దీంతో పాల్వంచ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదనపు కట్నం వేదింపుల కింద భర్త, అత్తమామలు, ఆడపడుచుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రజాగళం వినిపించే తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు




పాల్వంచ టౌన్, మే 19 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై శాసనమండలిలో ప్రజాగళం వినిపించే తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందామని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు, ఎంఎల్‌సీ ఎన్నికల కొత్తగూడెం నియోజకవర్గం సమన్వయకర్త తుళ్ళూరు బ్రహ్మాలు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని అల్లూరిసెంటర్ వద్ద ఉన్న వరలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. అపర మేధావి తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే విద్యావంతులు నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, తీన్మార్ మల్లన్న టీం మహేష్ వర్మ, కొండం వెంకన్న, జలీల్, బద్ది కిషోర్, నకల రంగారావు, అయితా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



పాల్వంచ అర్బన్, మే 19 - ప్రభాతవార్త:
తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ అన్నారు. ప్రశ్నించే గొంతుకకు పగ్గాలు యువత ఇవ్వాలని అన్నారు. పాల్వంచలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ నాగ సీతారాములుతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే నాయకుడు మన వరంగల్,నల్గొండ, ఖమ్మం ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, నాకల రంగారావు, అభిమానులు పాల్గొన్నారు.

## సకల జనులకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు కావాలి



పాల్వంచ టౌన్, మే 19 - ప్రభాతవార్త:
ప్రపంచంలోని సకల జనులకు చిరంజీవి ఆంజనేయ స్వామి ఆశీస్సులు కావాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు హేమ్లాతండాలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో దీక్ష పొందిన ఆంజనేయ దీక్షపరులచే భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, నరసింహారావు, నూనావత్ వెణు, తేజావత్ రమేష్, సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## మొగరాలగుప్పలో నీటి సమస్యతో ప్రజల ఇబ్బందులు



ములకలపల్లి, మే 19 ప్రభాతవార్త :
మండల పరిధిలోని మొగరాలగుప్ప గ్రామంలో డబుల్‌బెడ్‌రూం కాలనీలో ప్రజలు గత ఐదురోజులుగా నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. డబుల్‌బెడ్‌రూం కాలనీ వద్ద ఏర్పాటు చేసిన చేతిపంపు నుంచి నీరు రాకపోవడంతో తాగునీరు, ఇంటి అవసరాలకు నీటి వసతిలేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. మిషన్ భగీరథ పైపులైను కనెక్షన్ లేకపోవడంతో పాటు పంచాయతీ ట్యాంకర్ ద్వారా ఒకరోజు నీటిని అందిస్తే మరోరోజు ఇవ్వడంలేదని, అంతేకాకుండా ట్యాంకర్‌తో తెచ్చిన నీరు సరిపోవడంలేదని వాపోయారు. కాలనీలో 25 కుటుంబాలు నివసిస్తున్నాయని వీరంతా నీటి సమస్యతో బాధపడుతున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పందించి డబుల్‌బెడ్‌రూం కాలనీవాసుల నీటి సమస్యను తీర్చాలని, మరమ్మతులకు గురైన బోరును బాగుచేయించి నీటిని అందించాలని కోరుతున్నారు. నిరసన తెలిపిన వారిలో కాలనీవాసులు కీసరి బాబూరావు, పొట్టా రమేష్, ఇర్పా వీరభద్రం, మడకం వినోద్, గుండి చిన్నబాబు, కొర్సా రాధ, రాంబాబు, దుర్గ, కొర్సా నర్సింహారావులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



ములకలపల్లి, మే 19 ప్రభాతవార్త :
మండల పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్‌రోడ్ వద్ద ములకలపల్లి ఎస్సై రాజమౌళి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పాల్వంచ-దమ్మపేట రహదారిలో వచ్చిపోయే వాహనాలను ఆపి ఈ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు వాహనపత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ క్రైం, మే 19 - ప్రభాతవార్త:
తనకు పాతబాకీ చెల్లించాలని చెప్పినందుకు కోపోద్రిక్తుడైన బానోత్ రాము అనే వ్యక్తి షాపులో ఉన్న వస్తువులను పగులగొట్టి దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని నాగారం కాలనీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ నాగారం కాలనీలో కిరాణా షాపు నడుపుతున్న ఇలాసాగరపు రాధమ్మ, భర్త నాగేశ్వరరావుల షాపుకుబానోత్ రాము ఆదివారం రాత్రి వచ్చి తనకు మందు పోయాలని చెప్పాడు. అయితే తన పాతబాకీ చెల్లించాలని చెప్పడంతో కోపోద్రిక్తుడై నువ్వుషాప్ ఎలా నడుపుతావో నేను చూస్తానంటూ షాపులోకి వెళ్లి సామాన్లు ధ్వంసం చేశాడు. వాటి విలువ సుమారు రూ.2 లక్షలు వరకు ఉంటుంది. అందే విధంగా రాధమ్మ భర్త నాగేశ్వరరావుపై దాడి చేసి కొట్టడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ధాన్యం బోనస్‌పై మల్ల గుల్లాలు..!

**లావు రకాలకు ఇవ్వకుంటే వ్యతిరేకత తప్పదు**

**బీఆర్ఎస్, సిపిఎం ప్రకటనతో రైతుల్లో చర్చ**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ధాన్యం క్వింటాకు మద్దతు ధరకు అదనంగా 500రూపాయలు బోనస్ అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. బోనస్ కేవలం సన్నరకం ధాన్యానికి మాత్రమే ఇస్తానని సర్కారు లీకేజీ ఇచ్చింది. దాన్ని గులాబీ పార్టీ వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేసింది. బీజేపి కూడా ఆందోళనలు చేసింది లావు రకంతో సహ అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసింది. బీజేపి కూడా ఆందోళనలు చేసింది లావు రకంతో సహ అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసింది. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతునిచ్చిన సిపిఎం పార్టీ ఈ అంశంపై గులాబీ పార్టీతో గొంతు కలిపింది. దాంతో అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ఇవ్వాల్సిందే అనే అంశంపై రైతాంగంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 గ్యారెంటీల్లో భాగంగా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాకు 500రూపాయలు బోనస్ చెల్లిస్తామని వాగ్దానం చేసింది. అయితే ఇటీవల ఆ పార్టీ బోనస్ విషయంలో కేవలం సన్నరకం ధాన్యానికి మాత్రమే ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ అంశంపై స్పష్టంగా ప్రభుత్వం ఒక ప్రకటన చేయనప్పటికి కేవలం సన్న రకాలకు మాత్రమే ఇస్తారని చర్చ విస్తృతంగా జరిగింది. దీంతో ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. అన్ని రకాల ధాన్యాలకు క్వింటాకు రూ.500బోనస్ చెల్లించాల్సిందే అంటూ డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో ఆ పార్టీ ఆందోళనలు నిర్వహించింది. ఇదిలా ఉంటే ఇదే అంశంపై ఎన్డీఏ కూటమిలో భాగస్వామి కాంగ్రెస్ పార్టీకి మొన్నటి ఎన్నికల్లో మద్దతునిచ్చిన సిపిఎం కూడా అన్ని రకాల ధాన్యాలకు రూ.500బోనస్ ఇచ్చి తీరాల్సిందేనని డిమాండ్ చేసింది. అత్యధికంగా లావురకం ధాన్యం పండించే రైతులకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ వాగ్దానం చేసిన విధంగా అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. దాదాపు రైతులు లావురకం ధాన్యమే అత్యధిక శాతం పండిస్తున్నారు. ఉదాహరణకు ఖమ్మం జిల్లాలో ఒక ఖరీఫ్ సీజన్‌లోనే దాదాపు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తారు.అందులో 60 నుండి 70శాతం వరకు లావు రకం ధాన్యమే రైతులు పండిస్తున్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బోనస్‌తో పాటు ఇతర గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని ఇటీవలే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఒక సమావేశంలో ప్రకటించారు. అయితే అన్ని రకాల ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాకు రూ.500బోనస్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. సన్నరకం ధాన్యానికి బోనస్ ఇచ్చి సరిపెడితే రైతుల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ అంశాన్ని విపక్ష పార్టీలు విస్తృతంగా రైతుల్లోకి తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయి. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత దాదాపు ఆ వెంట నే రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గ్రామ పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆ తర్వాత పురపాలక, నగర పాలక సంస్థల ఎన్నికలతో పాటుగా సహకార సంఘాలు ఇతర ఎన్నికలు వరుసగా ఉంటాయి. ప్రధానంగా గ్రామ పంచాయితీ ఎన్నికలు రైతాంగంతో కూడుకున్న ఎన్నికలు కాబట్టి రైతుల్లో వ్యతిరేకత వచ్చే అంశాల వైపు కాకుండా రైతులను ప్రభావితం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని యువచరణలోనే ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 15లోపే రైతులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం కార్యచరణ మొదలుపెట్టింది. దాంతో పాటే ధాన్యం బోనస్ అంశంలో కూడా ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకొని ప్రకటించాల్సి ఉంది. మొత్తం మీద బోనస్ అంశాన్ని ప్రతిపక్షాలు విస్తృత ప్రచారంలోకి తీసుకువస్తున్నాయి.



## అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్రాలు, పండ్లు పంపిణీ

**ఖమ్మం కల్చరల్, మే 19, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ, బీసి మైనార్టీ మహాసేన జిల్లా అధ్యక్షులు పెళ్లి రోజు సందర్భంగా అమ్మ ట్రస్ట్ మంద సంజీవరావు నిర్వక్షణ ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టలు, పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థన కూడికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దైవజనులకు కూడికకు హాజరైన ప్రభు బిడ్డలు వారిని ఆశీర్వదించి ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాక్య పరిచర్యకు ముఖ్య ప్రసంగీకులు తిమోతిగాస్సాలిటీ మినిస్ట్రీ వ్యవస్థాపకులు ఖమ్మం జిల్లా ఐక్య వేదిక అధ్యక్షులు ఎం.తిమోతి, వాక్యమును బోధించడం జరిగింది. రఘునాథపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎల్.జయరాజు, మహాసేన ఫాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, ఎస్సీఎస్టీ,బీసీ మైనార్టీ మహాసేన బీసి సెల్ అధ్యక్షుడు బండారు ప్రభాకర్, ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారపాక వృద్ది, క్రీస్తు కృప ప్రార్థన మందిర సంఘ సభ్యులు ఇరుకు సుశీలం, మంద ప్రభాకర్, మంద శేషయ్య, యాతాకుల కోటేశ్వరరావు, సులుముల విజయ్, మంద చంటి, కీర్తన, పూజ, ఎస్తేర్, లక్ష్మీవాణి, సుహాసిని, యువనస్తులు వివేక్ అరవింద్, రుచిత,బ్లెస్సి, నిస్సి, బబ్లు నవదీప్, అర్పిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంకు చేరుకున్న కెకె శైలజ టీచర్

**కార్పొరేషన్, మే19, ప్రభాతవార్త:** నగరంలో ఆదివారం సిపిఎం పార్టీ ఖానాపురం హావేలీ కమిటీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేయుచున్న కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రిక కెకె శైలజ టీచర్ ఖమ్మం నగరానికి చేరుకున్నారు. వారికి ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో కార్యకర్తలు స్వాగతం తెలియజేశారు. స్వాగతం తెలియజేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, తుమ్మ విష్ణువర్ధన్, ఎస్.నవీన్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ నాగమణి, మూడోవ పట్టణ పార్టీ నాయకులు భూక్య శ్రీనివాస్, బండారు యాకయ్య, తుపాకుల లింగయ్య, బండారు వీరబాబు, శీలం వీరబాబు, షేక్ ఇమాం తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్క్ బి.ప్లానింగ్‌లో ప్రతిభ చాటిన కృష్ణవేణి



**ఖమ్మం విద్యావిభాగం, మే19, ప్రభాతవార్త:** ఆదివారం ప్రకటించిన బి.ఆర్క్ బి ప్లానింగ్‌లో ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యున్నత ప్రతిభతో బెస్ట్ ర్యాంకులు సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారు. డి.సోనియా 7, ఎమ్.మోహిత్ 72, ఏ.ప్రణీత్ పవర్ 149, ఎమ్.ఉజ్వాలా మానస 390, పి.నవదీప్ 462, ఎమ్.శశాంక్ 487, జి.కార్తిక్ 586, వై.ఉమేష్ చంద్రన్ 648, ఆర్.మేఘన 751, పి.రోహిత్‌కుమార్ 821, ఏ.హర్షిత్ 1029, ఎస్.ప్రియదర్శిని 1212, బి.వరుణ్ 1413, డి.ప్రేమ్‌కుమార్ 1592, ఎల్.సాయికుమార్ 1644, బి.భరత్‌కుమార్ 1682, బి.విశాల్ 1838, బి.చరణ్ 1873, జి.రోహిత్ 2138, డి.జయశ్రీ 2283,డి.అచ్యుత్ 2354, బి.ఇందుమతి 2385, బి.ప్రియాంక 2399, బి.శ్రీనివాస్ 2455, జి.స్వైలీ 2456, బి.దినేష్ 2538, బి.రామ్‌చరణ్‌తేజ్ 2623, డి.అరవింద్ 2996 కళాశాలకు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్ అభినందించారు.

## బి.ఆర్క్ ఫలితాల్లో నెం౹గా న్యూవిజన్

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:**



ఎన్‌టిఏ ప్రకటించిన బి.ఆర్క్-2024 ఫలితాల్లో నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థి బి.ప్రభంజన్ జాదవ్ 1, కె.వర్షిత్ 13, డి.మురళి కృష్ణ 28, జి.శ్రీరామ్ 41, జి.మహాశ్వి 48 ర్యాంకలతో తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ఇతర జిల్లాల విద్యార్థులు సాధించని అద్భుత విజయం ఇది అని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగం నుండి 550 మంది పరీక్షకు హాజరుకాగా వారిలో 10000లోపు 86 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని తెలిపారు. జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 395వ ర్యాంకు 99.98 ఉత్తమ పర్సెంటైల్‌తో ఆలిండియా ర్యాంకులను కైవసం చేసుకున్న న్యూవిజన్ అదే ఒరవడిని కొనసాగిస్తూ ఎంసెట్ 2024 ఫలితాల్లో కూడా రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులను పొందడం మేము అందిస్తున్న ఉత్తమ శిక్షకు ప్రభల తార్కాణమని తెలిపారు. రాబోయే నీట్, అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కూడా తమ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పరిమిత సంఖ్య గల విద్యార్థులతో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు వారిదైనా ప్రతిభ చూపి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన తల్లిదండ్రులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికెప్రసాద్, డైరెక్టర్ సిహెచ్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

# బి-అర్క్, ప్లానింగ్ ఫలితాల్లో మెరిసిన హార్వెస్ట్ ఆణిముత్యాలు



**ఖమ్మం విద్యావిభాగం, మే19, ప్రభాతవార్త:**
దేశ వ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో అర్కిటెక్చర్, ప్లానింగ్ విద్యనభ్యసించుటకు ఎన్‌టిఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బి-ఆర్క్, ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెలలో నిర్వహించిన మెయిన్స్ రెండవ దఫా బి.ఆర్క్, ప్లానింగ్ పరీక్షా ఫలితాలు ఈనెల 19న ఎన్‌టిఏ వారు ప్రకటించారు. తమ కళాశాల నుండి 51మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యార్థి ఎ.రాహుల్ పృధ్వి, బి.ఆర్క్ విభాగంలో ఆల్ ఇండియా 24వ కేటగిరి ర్యాంకు సాధించడం అద్భుత ఫలితమన్నారు. ఆల్ ఇండియా ర్యాంక్ విభాగంలో వి.సత్యతథాగత్ 297వర్యాంకు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. వివిధ కేటగిరీలలో తమ విద్యార్థులు వి.శ్రీకాంత్ 40వ ర్యాంకు, జి.చిన్మయి 85వ ర్యాంకు, ఆర్.అమూల్య 237వ ర్యాంకు, బి.హైందవి రాథోడ్ 335వ ర్యాంకు, డి.సంతోష్ 382వ ర్యాంకు, ఎస్.కరుణ్‌శేఖర్403వ ర్యాంకు, బి.ఈశ్వర్ కీర్తన్ 455వ ర్యాంకు, పి.హెమశ్రీ 737వ ర్యాంకు, బి.కార్తిక 750వర్యాంకు, ఎస్.అరవింద్ సన్ని 792వ ర్యాంకు, జి.సాయి సుచరిత 915వ ర్యాంకు, ఎం.నాగఫణి 939వ ర్యాంకు, ఎస్.తపస్వి 962వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ప్లానింగ్ విభాగంలో బి.కార్తిక 271వ ర్యాంకు సాధించడ జరిగిందన్నారు. బిఆర్ విభాగంలో 100లోపు ముగ్గురు 1000లోపు 15మంది, 2000లోపు 25మంది, 3000లోపు 32మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని వారు వివరించారు.

ఆదివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## నేడు ఉమ్మడి జిల్లాలో కేటీఆర్ పర్యటన

**ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మే 20న సోమవారం ఉమ్మడి జిల్లాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఇల్లందు నియోజక వర్గంలో ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12గంటలకు కొత్తగూడెం నియోజకవర్గంలో కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 4గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజీలో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని సమీక్షిస్తారు.

## కేటీఆర్ పర్యటన విజయవంతం చేయండి

- రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కేటీఆర్ ప్రచారం
- సేవ చేయాలని వచ్చిన రాకేష్‌రెడ్డిని ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



ఖమ్మం- నల్గొండ- వరం గల్ పట్ట భద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి నిర్వహించనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని లోక్‌సభలో పార్టీ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10గంటలకు ఇల్లందు నియోజకవర్గంలో పర్యటించి, సింగరేణి జేకే గ్రౌండ్స్ లో జరిగే పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే నియోజకవర్గ పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడాతరని చెప్పారు. తర్వాత సాయంత్రం 4గంటలకు ఖమ్మం ఎస్బిఐటి కాలేజీలో జరిగే ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రుల ఓటర్ల సమావేశంలో పాల్గొని, దిశా నిర్దేశం చేస్తారని నామ నాగేశ్వరరావు తెలిపారు. బ్యాలెట్ పేపర్‌లోని మూడో నెంబర్ క్రమసంఖ్యలో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యావంతుడు రాకేష్‌రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చిన రాకేష్‌రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ను గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్టపడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు అన్ని రంగాల్లోని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు.

# జెఈఈ బిఆర్క్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం

**ఖమ్మం విద్యావిభాగం, మే19, ప్రభాతవార్త:**



దేశ వ్యాప్తంగా నిర్వహించిన జెఈఈ బిఆర్క్-2024 ఫలితాల్లో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తమ అధిక్యాన్ని చాటుకొన్నారు. పరీక్షా విధానం మారిన ప్పటికి రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంక్స్ జె.శ్రీకాంత్ 10, జీవన్‌కుమార్ 645, ఆఫనాన్ ఫైసల్ 1217, కె.హర్షవర్ధన్ 1699, సాయిచరణ్ 1865, బి.సరిత 1962, బి.వినాయక్ 2023, జి.కేశవ కుమార్ 2403, డి.రిషిక్ 2608, హేమలత 2751, సాయిగాయత్రి 4127, అంజాద్ 5732, లాస్యశ్రీ 5799 సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభ వజ్ఞులైన అధ్యాపకబృందం, బోధనా నుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ ఇంటర్‌తో పాటే ఐఐటి, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం, అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటి ఫౌండేషన్ కల్గిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి ర్యాంకులు సాధించామని వారు తెలిపారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఈటల రాజేందర్ ఖమ్మం రాక

**బీజేపి ఆత్మీయ సమ్మేళనం**

**ఖమ్మం ప్రభాతవార్త:**



మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటెల రాజేందర్ నేడు ఖమ్మంకు రానున్నారు. నేటి సాయంత్రం 5గంటలకు జరిగే బీజేపి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొంటారు. బైపాస్ రోడ్‌లోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో జరిగే బీజేపి శ్రేణుల సమావేశంలో పాల్గొని ప్రసంగించనున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిశాక ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈనెల 27న జరగనున్న నేపథ్యంలో ఆయన ఖమ్మంకు విచ్చేసి పార్టీ ముఖ్య నేతలతో చర్చిం చనున్నారు. పార్టీ గెలుపుకో సం మూడు జిల్లాల నేతలతో ఆయన మాట్లాడను న్నారు. ఈటెల రాజేందర్ ఖమ్మం విచ్చేస్తున్న సందర్భం గా బీజేపి నేతలు కార్యకర్తలు భారీగా ఈ సభకు తరలిరాను న్నారు. సభ కార్యక్రమం అనంతరం ఈటెల రాజేందర్ ఖమ్మం బీజేపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు నివాసంలో బస చేయనున్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే సుందరయ్యకు ఘన నివాళి

- దేశంలో విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి
- సుందరయ్య 39వ వర్ధంతి సభలో నున్నా

**కార్పొరేషన్, మే19, ప్రభాతవార్త:**



శుక్రవారం స్థానిక సుందరయ్యభవనంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి జరిగింది. మొదట సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అట్టి విధానాలపై పోరాటమే అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే మనం సుందరయ్యకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, పార్టీ రాష్ట్ర నాయకులు యం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, పి.ఝాన్సీ, నందిపాటి మనోహర్, నాయకులు బొడపట్ల సుదర్శన్, మెరుగు రమణ; మాచర్ల గోపాల్, వాసు, నాదెండ్ల శ్రీనివాస్, వై.శ్రీనివాసరావు, వీరబాబు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

అశ్వాపురం,మే19,(ప్రభాతవార్త).



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ కోరారు.పది సంవత్సరాలలో నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు నేడు ప్రభుత్వ మెడలువంచి నిరుద్యోగుల పక్షాన పోరాడుతామనడం విడ్డూరంగా వుందన్నారు.కేసీఆర్ నియంతృత్వ పోకడలను ప్రశ్నించినందుకు మల్లన్నను జైలుకు పంపిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసని,బీఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తనవంతు కృషిచేసిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

## ఇరుగువారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,మే19,(ప్రభాతవార్త).



మండలంలోని అమెర్దా పంచాయితీలో ఆదివారం జరిగిన ఇరుగు పెద్దనర్సయ్య-అలివేలు దంపతుల కుమారుడు ప్రశాంత్-కీర్తిల వివాహ వేడుకలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక లారీలకు బొగ్గు లోడింగ్ ఇవ్వాలి

మణుగూరు,మే19,(ప్రభాతవార్త).



రోడ్డు రవాణా ద్వారా బొగ్గు రవాణా నిలిపివేయాలనే సింగరేణి అధికారుల ఆలోచన విరమించుకొని స్థానిక లారీలకు బొగ్గులోడింగ్ కేటాయించాలని సత్తుపల్లి లారీ ఓనర్స్ చేస్తున్న నిరసనకు శనివారం మణుగూరు లారీ ఓనర్స్ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా లారీ యజమానులు మాట్లాడుతూ కొత్తగూడెం సత్తుపల్లి బొగ్గుగనుల ఏరియాలలో ఉత్పత్తి ప్రారంభించినప్పుడు లారీలకు 40శాతం లోడింగ్ ఇస్తామని సింగరేణి అధికారులు హామీ ఇవ్వడంతో లారీలు కొనుగోలుచేసిన లారీ యజమానులు నేడు లోడింగ్ లేకపోవడంతో ఫైనాన్స్‌లు ట్యాక్స్‌లు ఇన్సూరెన్స్‌లు డ్రైవర్ల క్లీనర్ల జీతాలు చెల్లించలేక వీధిన పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి 40శాతం లోడింగ్‌ను లారీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లారీయజమానులు మిడిదొడ్ల నాగేశ్వరరావు శ్రీను వెంకన్న బాబు లాలు తాతబ్బాయి అంజయ్య రామకృష్ణ మురళి ఉప్పలయ్య నాగయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లారిశెట్టి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవాకార్యక్రమాలు

మణుగూరు,మే19,(ప్రభాతవార్త).



మణుగూరు లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు-భానుమతి దంపతుల 45వ వివాహ వార్షికోత్సవం శనివారం సాయంత్రం లయన్స్‌క్లబ్ వాసవి క్లబ్ వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.మణుగూరులోని బాలవెలుగు పాఠశాలకు 10వేల రూపాయల నగదు మరియు అశ్వాపురం మండలం మంచికంటినగర్‌లోని ఆరేపా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి 10వేల రూపాయల నగదు 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పూర్ణచంద్రరావు సెక్రటరీ మీరాహుస్సేన్ జోన్‌చైర్‌పర్సన్ డెసిగ్నేట్ భూక్యా ప్రసాద్ కముజు చంద్రమోహన్ డాక్టర్ దుస్సా సమ్మయ్య ఎం నాగేశ్వరరావు దోసపాటి వెంకటేశ్వరరావు దుగ్గి సతీష్‌కుమార్ డాక్టర్ శశిధర్ బాలకృష్ణ శ్రీను వాసవిక్లబ్ నుండి కడవెండి విశ్వనాథ గుప్తా బండారు నర్సింహారావు చిత్తలూరి రమేష్ బొగ్గవరపు అంజలి మురారి పురప్రముఖులు దొబ్బ వెంకటప్పయ్య వెంకట్ రవి కుటుంబసభ్యులు ప్రదీప్ డాక్టర్ కోలా కృష్ణమోహన్ ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి

**-టెన్త్, ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం**

**-సొసైటి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్**

మల్హార్‌రావు, మే 19, (ప్రభాతవార్త)

అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుతూ ఒక శాస్త్రవేత్తగా, ఒక అంబేద్కర్ గా ఎదగాలని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి రిజిస్ట్రేషన్ నెంబర్ 542 రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆకాంక్షించారు. ఏపైయు కాళేశ్వరం జోనల్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటి హాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి, తమ ప్రతిభను చాటిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య మాట్లాడారు విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన చింతల తేజోరాం, రామిడి చాందిని, బిర్నేని స్ఫూర్తి, పల్లెర్ల అమూల్య తాండ్ర నక్షత్రా, సాగర్ల లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. రమాబాయి అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాలను, గోల్డ్ మెడల్స్ అందజేశారు. సొసైటి అనుబంధ సంఘాల నాయకులు రావుల మొగిలి, కొండ రాజమ్మ, కొండ్ర సారయ్య, కేశారపు సురేందర్, కొండూరి మమత, రణధీర్ రావు, రాజ్ కుమార్, రాకేష్, రాజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

చెన్నారావుపేట, మే 19, (ప్రభాతవార్త)

అనారోగ్యంతో భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో ఆదివారం నెలకొంది. గ్రామానికి చెందిన ఎదురబోయిన వీరమల్లు ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడన్నారు. ఆరోగ్యం విషమించి మృతిచెందడం జరిగిందన్నారు. కాగా వీరమల్లు కుమారుడు రవిచరణ్ మృతిచెంది సుమారు ఏడాది గడిచిందన్నారు. అంతలోనే తండ్రి మృతిచెందడం కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య కూతురు, బంధువులు, కన్నీరు మున్నీరుగా విలపించారు. కుమారుడు గతంలో చని పోవడంతో కూతురు రవళి తలకొరివి పుట్టి అంత్యక్రియలు పూర్తి చేశారు.

**సంఘ నాయకుల పరామర్శ....**

విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక మండల సంఘం అధ్యక్షుడు బండి ఉపేందర్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ కమిటీ అధ్యక్షులు తెప్ప రమేష్, సిఐటియు అధ్యక్షులు అల్లాడి వెంకటనారాయణ, కార్యదర్శి బండి శ్రీను, కోశాధికారి శ్రీనివాస్, వీరేందర్, ప్రసాద్, భారతి, అశోక్ తదితరులు ఉన్నారు.

## సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిస్తాం

భూపాలపల్లి, మే19, (ప్రభాతవార్త



ఈనెల 27న జరిగే ఎంఎల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు ఇచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా బందు సాయిలు మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య మరో గాంధీ, ఆదర్శ కమ్యూనిస్టు నాయకులు అని దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన నాయకుడని, అంటరానితనంను రూపుమాపారని అన్నారు. పోరాటంలో భాగంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచటం జరిగిందని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి రాజేందర్, రమేష్, మేకల మహేందర్, గడప శేఖర్, లక్ష్మయ్య, కోసర్ రమేష్, లక్ష్మక్క, ఉషారాణి, రజని, రోజా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

రేగొండ, మే 19, (ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలైన సంఘటన ఆదివారం సాయంత్రం రేగొండ మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారీ కిందపడ్డాడు. చుట్టుపక్కల ప్రజలు గమనించి సలయను 108 అంబులెన్స్ వాహనంలో పరకాల లోని సివిల్ హాస్పిటల్ కి తరలించారు. గాయాలైన సదయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మికులు కోరారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ, మే 19, (ప్రభాతవార్త



తమతో పదవ తరగతి వరకు చదివిన తోటి స్నేహితుని కుటుంబానికి స్నేహితులందరూ కలిసి ఆర్థిక సాయం చేశారు. మండల కేంద్రంలోని తడిపల్లికి చెందిన బండి కోటేష్, అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ఆదివారం మృతుని స్నేహితులు 50 కిలోల బియ్యం, రెండు నూనె ప్యాకెట్లు సహాయం చేశారు. స్నేహితులని ఆదుకుంటామని అన్నారు. యంజాల అనిల్, తాళ్లపల్లి రాజుగౌడ్, మొద్దుల రాము, మంతెన తిరుపతి, వెల్దండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసిలో పలువురి చేరిక

భూపాలపల్లి, మే19, (ప్రభాతవార్త

భూపాల పల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఫిట్ సెక్రటరీ పి శ్రీనివాస్ అధ్యక్షతన పలువురు నాయకులు ఆదివారం బ్రాంచీ కార్య దర్శి మోటపలుకుల రమేష్ ఆధ్వర్యంలో ఏఐటియుసిలో చేరారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటికే 6వ గనిలో పనిచేస్తున్న హెడ్ ఓవర్‌మెన్ మనోజ్‌కుమార్‌ను కందువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు ఏఐటియుసిలో చేరగా మోటపలుకుల రమేష్ కందువా కప్పి ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ తోట రాంచందర్, నాయకులు జి శ్రీనివాస్, ఆసీఫ్‌పాష, నూకల చంద్రమౌళి, ఎస్ కృష్ణమూర్తి, కరీముల్లా, ఎల్ శంకర్, ఎం సత్యనారాయణ, రాంబాబు, ఎం సిద్దయ్య, బ్రహ్మచారి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

మరిపెడ,మే19,(ప్రభాతవార్త



గ్రామంలో నివాసం ఉండకుండా గత నెలరోజులుగా విధులకు దుమ్మా కొడుతున్న గ్రామ కార్యదర్శిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని బుర్హాన్‌పురం గ్రామస్థులు చాగటి శ్రీనివాస్, గడ్డం జోగిరెడ్డి, గుగ్గిళ్ళ పుల్లయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం ఆదివారం వారు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బావిలో చెప్పులు, చెత్తాచెదారం, కాలి దబ్బాలు పెరుకపోయి ఉన్న నీటిని త్రాగే దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శి మంజులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. గ్రామ కార్యదర్శిని బావిలో బ్లీచింగ్ ఫౌడర్ వేయాలని కోరినా పట్టించుకోకుండా ఇంటి పన్ను, నల్లా పన్ను కట్టాలని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. వారి వెంట దొడ్డ జనార్ధన్‌రెడ్డి, మర్రి బిక్షం, సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సుందరయ్య స్ఫూర్తితో పోరాడాలి




కురవి,మే19,(ప్రభాతవార్త

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రముఖ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలను ఉదృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని, వెట్టిచాకిరి విముక్తి కావాలని అంటరానితనం వివక్షత ఉండని సమాజం ఏర్పడాలని కోరుకున్నాడన్నారు. సమసమాజ స్థాపన కోసం సుందరయ్య కలలు గన్న విప్లవ సాధన కోసం కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, పేద మధ్యతరగతి ప్రజలంతా ఏకం కావాలని రాబోయే రోజుల్లో నిర్వహించే పోరాటాలలో ప్రజలంతా పాల్గొని సుందరయ్య కలలు గన్న మార్పు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మడేటి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, మల్సూర్, పిట్టల వెంకన్న, మాలోత్ కిషన్, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, జ్యోతిబసు వీరేందర్, దేవ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా సాంబయ్య

నల్లబెల్లి, మే 19, (ప్రభాతవార్త



కబడ్డీ క్రీడ నల్లబెల్లి మండల అసోసియేషన్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన దామ సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు (రణరంగం) బొట్ల ప్రతాప్ పేర్కొన్నారు. అధ్యక్షునిగా దామ సాంబయ్య, కార్యదర్శిగా నల్ల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షునిగా ఉడుత శ్రీకాంత్, కోశాధికారిగా అనంతుల రమేష్, సలహాదారులుగా పిట్టల కొమ్మాలు, రామకృష్ణలను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నా ఓటమి కోసం సీఎం కుట్ర చేస్తున్నడు : జడ్సన్



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త19:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నా ఓటమి కోసం కుట్ర చేస్తున్నడని ఇందు కోసం ఏడుగురు మంత్రులు, 34 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దింపారనివరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బక్క జడ్సన్ సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాకతీయయునివర్సిటిలో జరుగుతున్న అవకతవకలపై జరిగిన విషయాన్ని బయటికి తీసుకొని వచ్చింది నేనే అన్నారు. దీంతో నాకు గ్రాడ్యుయేట్స్ నా వెంటనే ఉన్నారన్నారు. దీన్ని చూసి తాము ఓడిపోతామని గమనించి సీఎం ఇలాంటి కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. ఇదిఇలా ఉండగ తనకు ఓటు వేయాలని కోరుతు ఇల్లందులో విస్తృత ప్రచారం చేశారు.

## అజరామరుడు సుందరయ్య



నల్లబెల్లి, మే 19, (ప్రభాతవార్త

తెలంగాణ సాయుదపోరాట యోధుడు కమ్యూనిస్టు ఉద్దండుడు పుచ్చపల్లి సుందరయ్య అజరామరుడని సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పుచ్చపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ సుందరయ్య జీవితం ప్రజాసేవకు అంకితమైందని సోషలిస్టు సమాజంలో ఈ రోజు ఎలాంటి బాధలు లేకుండా ప్రజలు జీవించగలుగుతున్నారని దీనికి కారణం ఇలాంటి మహనుభావులన్నారు. ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, బొడిగె సమ్మయ్య, క్రాంతికుమార్, పల్లె రవి, నారాయణస్వామి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...** పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని గిర్నిబావి, తొగర్రాయి, తిమ్మంపేట గ్రామాల్లో ఆదివారం పుచ్చపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నాయకులు పుచ్చకాయల నర్సింహారెడ్డి, పుచ్చాకాయల కృష్ణారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, చల్లా నర్సింహారెడ్డి, రమేష్, కల్వాల సుధీర్, దొనపాటి సంజీవరెడ్డి, శివరాత్రి సాంబయ్య, నల్లగొండ మొగిళి, నల్లగొండ కోటి, సాంబయ్య, పొన్నం రాజు, కటకం సాంబమూర్తి, కోడెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 32వ రెడ్డి సంఘం సర్వసభ్య సమావేశం



నర్సంపేట, మే 19, (ప్రభాతవార్త

పట్టణంలోని రెడ్డిశుభకార్య వేదిక ప్రాంగణంలో రెడ్డి పరపతి సంఘం సమావేశం అధ్యక్షులు కంది గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని తీర్మాణాన్ని ఆమోదించారు. రెడ్డి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ ప్రధాన కార్యదర్శి గోపు జైపాల్‌రెడ్డి అన్నారు. సంఘం అభివృద్ధికి సభ్యులు మరింత కృషి చేయాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఫించన్ ఆదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : జీఎం



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త19:

24 ఏరియా వైసీఓఏ క్లబ్ నందు రేపు 23 ఉదయం 11 గంటలకు సింగరేణి మాజీ కార్మికులకు ఫించన్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఫించన్‌కు సంబందించిన సమస్యలు ఏమైన ఉంటే మాజీ కార్మికులు వారికి సంబంధించిన పూర్తి వివరాలను తీసుకొని సమావేశానికిహాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అసిసెంట్ కమీషనర్ సీంపీఎఫ్ అధికారి హాజరుకాన్నుట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సభను విజయవంత చేయండి : హరిప్రియ



ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త18:

పట్టణంలోని జేకే సింగరేణి గ్రౌండ్ నందు బిఆర్ఎస్ అధ్వర్యంలో నిర్వహించే వరంగల్ ఖమ్మం, నల్గొండఎమ్మెల్సీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగ సభా ప్రాంగణాన్నిఅమె పరిశీలించారు. సమావేశానికి హాజరు అగు నాయకులు, కార్యకర్తలు సంఖ్యన బట్టి ఏర్పాటు ఏలా చేయాలని దాని పై స్థానిక నాయకులతో చర్చించారు. మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్లు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తెలిపారు. నియోజకవర్గంలోని ఉన్న గ్రాడ్యుయెట్ ఓటర్లు విజ్ఞతతో ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికిబిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రాడ్యూట్ అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో దిండిగాల రాజేందర్, జేకే శ్రీను, శ్రీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక పాల్గొన్నారు.

## పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి

పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పేర్కొన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా కట్టంగూర్ మండలకేంద్రంలోని ఎన్ఆర్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాం తాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అన్నారు. మార్క్సిస్టు సైదాంతిక భావాజాలం గల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు. సుందరయ్య జీవితం ఆదర్శ వంతమైనదనీ ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూ ప్రజలతో ఉండి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మందలపల్లిలోని ఎపిఆర్ఎస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన టి10 క్రికెట్ టోర్నమెంట్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. గ్రామ పెద్దలు, యూత్ సభ్యుల సహకారంతో జరుగుతున్న 7వ సీజన్‌ను ఎమ్మెల్యే జారె ఆదివారం ప్రారంభించి కొంత సేపు బ్యాటింగ్ చేసి యువతను ఉత్సాహ పరిచారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో దోహద పడతాయని, మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు పంపిణీ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం....నా ఆశయం

### -సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి



*పెద్దఅడిశర్లపల్లి,మే19,ప్రభాతవార్త:*
పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారికి సేవ చేయడమే నా ఆశయం నా లక్ష్యమని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి అన్నారు,ఆదివారం నాడు నల్లగొండ రివర్‌నిమ్స్,సూర్య హాస్పిటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యాశిబిరంలో గ్రామంలోని యువకులు ఉత్సాహంగా పని చేయడం జరిగింది,మండలంలోని 210 మందికిపైగా ఉచితవైద్యం,పరిక్షలతో పాటు వారికి మందులను కూడా ఉచితంగా సరాపర చేసినారు,అనంతరం సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన నేను నా గ్రామంలోని ప్రజలకు వైద్యాసేవలు అందించడం నాకు చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు,గ్రామంలోని ప్రజలకు ఎలాంటి వైద్యాపరమైన సమస్యలు వచ్చినప్పుడు నా వంతుగా వారికి ఉచితంగా వైద్యా సేవలు,శస్త్ర చికిత్సలు,జనరల్ సర్జరీలు చేయడంతో పాటు వారికి సలహాలు.సూచనలు చేయడానికి సహకరిస్తానని ఆయన అన్నారు,గ్రామస్తులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు,మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు, మా స్వగ్రామంలో నెలలో రెండు రోజులు ప్రజలకు అ ందుబాటులో ఉంటూ వారికి ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆడెపు నర్సింహ్మా, నారబోయిన నారయణ,యాదగిరి,శ్రీనివాస్,అంజి

## కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

*చిట్యాల,మే 18,ప్రభాతవార్త*
చిట్యాల పట్టణ శివారులోగల శ్రీ బాల నరసింహాస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కరపత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈనెల 23 గురువారం రోజున స్వామి వారి తిరుకల్యాణం అచ్చంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్యయాదవ్, బెల్లీ సత్తయ్య, రేముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, పరమేష్, పందిరి రమేష్, సాగర్ల గోవర్ధన్,పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశాయాల సాధనకు కృషిచేయాలి



*అశ్వారావుపేట రూరల్, మే 19 ప్రభాతవార్త:*
భారత కమ్యునిష్టు యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి 39వ వర్ధంతి సభను బండి ఏసు అద్యక్షతన నిర్వహించారు. ఈ సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన జీవిత కాలంలో ఏ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేశారో వాటిని ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన అని అన్నారు. సమాజమే తన కుటుంబంగా భావించి జీవించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. జీవితాంతం కార్మికులు, శ్రామికుల కసం కృషి చేసిన కమ్యునిష్టు యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చిరంజీవి, గడ్డ సత్యనారాయణ, నారం అప్పారావు, వెంకటేశ్వరావు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జాతర వేడుకలో పాల్గొన్న జారె



*దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో జరుగుతున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం పాల్గొన్నారు. ఈ క్రమంలో అమ్మవారిని జారె ఆదినారాయణ దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే జారెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి



*దమ్మపేట, మే 19 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం అమరజీవి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని ఆయన ధనిక కుటుంబంలో పుట్టినా జీవితాంతం కమ్యునిష్టు ఆచరణతో ఉండటం ఆయన సొంతం అని అన్నారు. కులం, మతం లేని సమాజం కొరకు ఆచరణలో తన పేరు చివర ఉన్న రెడ్డి పదాన్ని తొలగించి సుందరయ్యగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. సుందరయ్య జీవితాన్ని ఎన్ని పేజీలుగా రాసినా ఎన్ని గంటలు చెప్పినా చాలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీనివాసరావు, చీకటి లక్ష్మినారాయణ, బ్రహ్మయ్య, ఎస్‌కె నభీ, నాగుల్‌మీరా, అనిల్, జగపతిరావు, రామకృష్ణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ముత్యాలమ్మకు స్థలాన్ని కేటాయించండి



*దమ్మపేట రూరల్ ,మే 18 ప్రభాతవార్త :*
స్థానిక మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ముత్యాలమ్మ జాతరలు చేస్తున్నప్పటికీ ముత్యాలమ్మ గుడికి చెందిన ముత్యాలమ్మకుంట స్థలాన్ని మాత్రం ఇప్పటివరకూ ఎవరూ పట్టించుకోవడంలేదనే ఆరోపణలు తరచుగా వినిపిస్తున్న క్రమంలో స్థానిక పెద్దలు కొందరు ఈ విషయాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్ళారు. ఆదివారం ఎంఎల్ఏ జారె ముత్యాలమ్మ గుడి కి విచ్చేసి ముత్యాలమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ , అత్యం వెంకటేశ్వరరావు, అత్తులూరి వెంకట రామారావు, చామర్తి గోపిశాస్త్రి లు ముత్యాలమ్మకుంట భూమి విషయాన్ని ఎంఎల్ఏ దృష్టికి తీసుకువెళ్ళారు. త్వరలోనే సంబంధిత విషయాల గురించి పూర్తిగా పరిశీలన చేసి అధికారులతో చర్చిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం తిరునాళ్ళ విశేషాల గురించి కమిటీ సభ్యులను అడిగితెలుసుకున్నారు. 5 రోజులపాటు నిర్వహించే జాతరలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు తగు చర్యలుతీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిటీ యువకులు ఎంఎల్ఏ జారె ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, కె.వి.సత్యనారాయణ,చిన్నబాబు, చక్రాల మల్లేశ్వరరావు,చిన్నశెట్టి రమేష్, సురేష్, కోరుకొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

*దమ్మపేట రూరల్ ,మే 18 ప్రభాతవార్త :*



కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతి కమ్యునిస్టు తప్పనిసరిగ్గా ముందుకు తీసుకువెళ్ళాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కోరారు. స్థానిక మండల కేంద్రంలోని సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుచ్చలపల్లి వర్ధంతి సభలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జారె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పుచ్చలపల్లి ఆశయాలు తనకెంతో ఇష్టమని, తాను కోరుకున్న ఆశయాలను, నిరుపేదలకు సేవచేసే అంశాలను తనను ఎంతగానో ఆకర్షితులను చేశాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు పుచ్చలపల్లి వలే సేవలు అందించే ప్రయత్నం చేస్తానని, మహానుబావుల ఆశయాలతో రాజకీయంగా మరింత ముందడుగు వేస్తానని, కామ్రేడ్‌లకు ఎప్పుడు ఎటువంటి అవసరాలు వచ్చినా తన పరిదిలో చేయగలుగుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మీనారాయణ,అర్జున్,కొప్పుల శ్రీను, పిల్లినాయుడు తదితరులు ఉన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి వేడుకలు

కొణిజర్ల,మే19,(ప్రభాతవార్త):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ధ్యేయంతో తన జీవితాన్నంతా ప్రజాసేవకే అంకితం చేసిన నిస్వార్థ ప్రజా గొంతుక, స్నేహశీలి భావితరాల మార్గదర్శి అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం కొణిజర్ల మండలంలో పలు గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పార్టీ జిల్లా నాయకులు బొంతు రాంబాబు, సిపిఎం పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమునగాలలో బస్టాండ్ సెంటర్ నందు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి





పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహానాయకుడు కేవలం పుచ్చలపల్లి సుందరయ్య మాత్రమేనని, నిత్యం ప్రజాసేవకే పాటుపడుతూ, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రాష్ట్ర నలుమూలల వ్యాపింపజేసి, అనేక మంది నాయకులను తయారు చేయుటలో ముఖ్య భూమిక పోషించిన మహనీయుడని సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సిపిఎం నాయకులు, కాళికా కార్యకర్తలు పాల్గొని విప్లవ జోహార్లు అర్పించారు

## మత ఫాసిస్టు రాజ్యం స్థాపనకు

# దిగజారి మాట్లాడుతున్న ప్రధానమంత్రి మోడీ

### మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు

వైరా, మే19,(ప్రభాతవార్త):
వైరా అమరవీరుల నగర్‌లో ప్రారంభమైన సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతుల్లో ప్రారంభోపన్యాసం చేసిన సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు మూడోసారి అధికారంలోకి రావడానికి అడ్డమైన పద్ధతుల్లో నీచంగా, దిగజారిన పద్ధతుల్లో మాట్లాడటం దేశ ప్రజలను అవమానకరమని అలాంటి ప్రధానమంత్రిని ప్రజలు ఓడించి తీరాలని లౌకిక ప్రజాస్వామిక దేశభక్తిగీత శక్తులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అజెండ్ల బిజెపి ఎన్‌టిఏ ప్రభుత్వంలో ప్రజలు పదరాని బాధలు అనుభవించారని, ముఖ్యంగా మతోన్మాద మారణకాండ మణిపూర్, గుజరాత్ రాష్ట్రాల్లో మతోన్మాద మారణకాండ కొనసాగించారని




ముఖ్యంగా మైనారిటీలను దళితులను ఆదివాసులను లక్ష్యంగా చేసుకొని చంపేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు మే19న ఆదివారం వైరా పట్టణంలోజరిగాయి. ఈ క్లాసులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి కె.అర్జున్‌రావు అధ్యక్షత వహించాలి. ఈ సందర్భంగా పోటు రంగారావు, పార్టీ కేంద్ర కమిటీ నాయకులు కెజి.రాంచదర్, పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని అర్జున్‌రావు ప్రవేశపెట్టారు. ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు.

# లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు

వైరా, మే19,(ప్రభాతవార్త):
లయన్స్‌క్లబ్ వైరా నూతన అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా మరికంటి రాంగోపాల్ ఎన్నికయ్యారు. పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన స్థానిక బాలాజీ టవర్స్ నందు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో 2024-25 లయన్స్ స్టిక్ సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా మరింత పేరు తీసుకొని రావాలని అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు



జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజన్ చైరనమన్ లగడపాటి ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు చింతనిప్పు వెంకటయ్య, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్‌పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల ప్రసాద్, నూకల వాసు, రాయపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్, మే 19,(ప్రభాతవార్త)
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలయంలో 23వ ఏకాదశి శ్రీలక్ష్మి నారాయణస్వామి వారి మహాయజ్ఞ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం ఏడాది పాటు ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించిన విషయం విదితమే. ఈ మహాయజ్ఞాన్ని పురస్కరించుకొని తొలుత ఆలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకనకదుర్గ అమ్మవారు, శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలు, శివలింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ, అశ్విన్‌కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో యాగక్రతువును జరిపించారు. ఈకార్యక్రమంలో తాడిశెట్టి గీతావాణి, కంచర్ల రజిని, ఇల్లెందుల మణెమ్మ, బండారు నాగమ్మ, గుండు రూప, ఇల్లెందుల రాజ్యం, కాపుగంటి రాజ్యం, బండారు అరుణ్‌కుమార్, ఒరుగంటి రమేష్, కోమటి భాస్కర్, ఇల్లందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైరా రిజర్వాయర్ మత్స్యకారుల ఆధ్వర్యంలో వైభవంగా గంగమ్మ జాతర



వైరా, మే19,(ప్రభాతవార్త):
వైరా రిజర్వాయర్ వర్షాలతో త్వరగా నిండి ఎప్పుడు కళకళలాడాలని, వైరా చెరువు ఆయకట్టు రైతులు, మత్స్యకారుల చేపల వేట త్వరలో కొనసాగాలని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వైరా మత్స్యకారుల ఆధ్వర్యంలో ఆదివారం వైరా చెరువు కట్ట దగ్గర ఉన్న గంగమ్మ గుడి దగ్గరికి వెళ్లి గంగమ్మకు సారె సమర్పించి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మత్స్యకారులు బద్దీకొట్టు సైదులు, బస్వాపురం ఖాదర్, వసంత కృష్ణ, మోటపోతుల భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మూడు కుట్టుమిషన్‌లు వితరణ




వైరా, మే19,(ప్రభాతవార్త):
మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా 3కుట్టుమిషన్‌లను నిరుపేదలకు అందించారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు ధాతృత్వంతో బానాపురం, వైరా తాటిపూడికి చెందిన మహిళలకు రూ.21వేలు విలువ చేసే 3 కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోక్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు లయన్ చోడవరపు బద్రినారాయణ, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, కొమిరెశెట్టి శ్రీధర్, జి.నాగేశ్వరరావు, బండారు రామారావు, మహిళలు తదితరులుపాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్

కామేపల్లి, మే 19 (ప్రభాతవార్త): ఖమ్మం కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ను జూన్ 8న నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని ఫిర్యాదు దారులు, నేరస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ఆదివారం కోరారు. కేసులను రాజీ చేసుకునేందుకు ఈ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 8వరకు పోలీసు స్టేషన్‌కు హాజరైతే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిన్న చిన్న దొంగతనం, చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు, వివాహ బంధానికి సంబంధించిన కేసులను రాజీ చేసుకోవచ్చు అన్నారు. అదే విధంగా అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం) పేకాట, లాక్‌డౌన్ కేసులు, ట్రాఫిక్‌కు సంబంధించిన కేసులు, కుటుంబానికి సంబంధించిన కేసులు, గుట్కా కేసులను ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని కేసునుపూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా బెల్లంకొండ ఆంజనేయులు





*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*

2024-25 సంవత్సరానికి సంబంధించి తల్లాడ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా బెల్లంకొండ ఆంజనేయులు, లయన్స్ క్లబ్ కార్యదర్శిగా కటికి వెంకటేశ్వరరావులు ఎన్నికయ్యారు. ఆదివారం తల్లాడలో జరిగిన కమిటీ సభ్యుల సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్‌లో తన వంతు సహాయ కార్యక్రమాలు చేస్తూ కోశాధికారిగా పనిచేసిన బెల్లంకొండ ఆంజనేయులును ఎన్నుకోగా ప్రస్తుత కోశాధికారిగా వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డిని ఎన్నుకున్నారు. గత లయన్స్ క్లబ్ చైర్మన్ వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విశేషంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భ:గా నూతన కమిటిను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, మిట్టపల్లి నరసింహారావు, శీలం వెంకటరెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా నిలపడం కోసం కృషిచేస్తా...

తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శంగా నిలపడం కోసం కృషిచేస్తానని నూతన క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి తన వంతు కర్తవ్యంగా సేవా కార్యక్రమాల్లో తన భాగస్వామ్యం ఉందని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు చేయడం కోసం సభ్యుల సహకారంతో ముందుకు వెళతానన్నారు. తనను చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## 320 సమావేశానికి హాజరైన ప్రతినిధులు



*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*

ఇంటర్నేషనల్ తెలంగాణ - 320 జిల్లాల మల్టిపుల్ కన్వెన్షన్ సమావేశం కరీంనగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి తల్లాడ నుండి వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, దారా శ్రీను, మిట్టపల్లి నరసింహారావు, కె. లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



*కల్లూరు, మే 19, ప్రభాతవార్త*

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా కల్లూరులో డాక్టర్ రాధాకృష్ణమూర్తి హాస్పటల్, సోమలింగారెడ్డి హాస్పటల్, మాధవి హాస్పటల్ నందు ఆదివారం రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, ఐద్వా కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, మండల కమిటి సభ్యులు బట్టు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులది



*పెనుబల్లి, మే 19, ప్రభాతవార్త*

పేదలకు భూమి పంచిన చరిత్ర కమ్యూనిస్టులది అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం వి.ఎం. బంజర సిపిఎం కార్యాలయంలో గాయం తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నైజాం నవాబు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని సాగించి, వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర సుందరయ్యది అన్నారు. ప్రజలకు వైద్యం, విద్య అందించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం వలన పేదలు మరింత సంక్షోభంలో పడి కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పేదలు అభ్యుదయ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగా గిరిజాపతి, తాండ్ర రాజేశ్వరరావు, చలమాల నరసారావు, చిరంజీవి, కండే సత్యం, నాగమణి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీ ఓట్లతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : ఉత్తమ్

*హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త*

ఈనెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నకు వేసి భా రీ మెజార్టీతో గెలిపించాలని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యం ఇందిరాభవన్‌లో పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రత్యర్ధి, గత ఎమ్మెలే య ఎన్నో ఇబ్బందులు పెట్టినా అరాచకాలు చేసినా అధైర్యపడకుండా కష్టపడి పని చేసి 2024 ఎమ్మెలే య ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించిన కార్యకర్తలకు మరోసారి ఈ ఎన్నికలలో కష్టపడి తీన్మార్ మల్లన న్నకు మెజార్టీ గెలుపుతో తనకు బహుమతి ఇవ్వాలని అన్నారు. మొన్న జరిగిన ఎంపి ఎన్నికలలో నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఎంపి స్థానాల ను మెజార్టీ ఓట్లతో క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు జోస్య ం చెప్పారు. పార్టీ సభ్యత్వం విషయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలో మొదటి స్థానంలో ఉంచినట్లుగా ఎమ్మెల్సీ ఎన్నికలలో సైతం ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న, చేయబోతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు సాధించేలా కృషి చేయాలన్నారు. నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా పిసిసి ఉపాధ్ య్క్షులు జగదీశ ్వర్‌రావును నియమి స్తున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పం చ్‌లు, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సమన్వయంతో పనిచేసి ఏదైనా సమస్య ఉంటే సమన్వయకర్తను సంప్రదించాలని ఆయన తన క్యాంప్ కార్యాల యంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న మాట్లాడు తూ బ్యాలట్ పేపర్‌లో 2వ వరుసలో ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటుగా 1 అంకె వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఈ ఎమ్మె ల్సీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గెలవలేదని, ఈసారి భారీ మెజార్టీతో గెలవడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త చేయి చేయి కలిపి కృషి చేయా లన్నారు. 2014 ఎన్నికలలో లీటర్ పెట్రోల్ రూ.60లు ఉంటే నేడు బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో అది రూ.110లకు చేరిందని, బిజెపి యువతకు ఏం చేసిం దో చెప్పి ఓట్లడగాలని అన్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్ధి ఎవరో గుర్తు పడతారా అని ప్రశి ్నంచారు. ఎంపి ఎన్నికల తర్వాత బిఆర్‌ఎస్ అడ్రస్ గల్లంతు కావడం ఖయమ న్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు ఇచ్చిన హామీలే కాకుండా ఇటీవల రాహుల్ గాంధీ ప్రక టించిన పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రమైన తల్లాడలో దొడ్డా కృష్ణయ్య భవనంలో ఆదివారం నిర్వహించారు. నాయకులు పుచ్చలపల్లి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశం కోసం, కుటుంబాలను, ఆస్తులను లెక్కచేయకుండా ప్రజల కోసం విశ్రాంతి లేఉకండా కష్టపడిన మహోన్నతమైన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజలు రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, మండల కమిటి సభ్యులు చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, రాజబోయిన సైదులు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మనోజ్ యాదవ్ మృతిపట్ల సంతాపం





*కల్లూరు, మే 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌కు చెందిన రాచబంటి శ్రీనివాసరావు సోదరుడు, రాచబంటి పుల్లయ్య, కళావతిల కుమారుడు రాచబంటి మనోజ్ యాదవ్ ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన పార్ధీవదేహాన్ని మనోజ్ మిత్రులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు కాంగ్రెస్ నాయకులు షేక్ యాకుబ్ అలీ, బొప్పన శ్రీనాథ్, కుంచాల గురవయ్య, తోట సుబ్బారావు యాదవ్, తాండ రాము లు, పసుపులేటి శ్రీనివాస్, మల్లేశ్వరరావు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, కృష్ణ, మాడిశెట్టి శ్రీనివాసరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, అబ్బూరి శ్రీధర్, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, బుర్రి వీరయ్య, జక్కు కృష్ణయ్యలతో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

## మట్టి తోలకాల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు

*కల్లూరు, మే 19, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో మట్టి తోలకాల విషయంలో కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మితిమీరిన లోడ్లతో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ వాహనదారులకు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదిలా ఉండగా గ్రామస్తులు నెమ్మదిగా వెళ్ళమని సూచించినప్పటికీ వారు దురుసుగా ప్రవర్తిస్తూ ట్రక్కులో ఉన్నటువంటి మట్టి పెడ్డలు వాహనదారులపై పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలిన గ్రామస్తులు కోరుచున్నారు. అధికారులు పరిష్మన్ ఇచ్చేటప్పుడు నియమ నిబంధనలు, పర్మిషత్ తీసుకునే వ్యక్తికి తెలియకచేయకపోవడం వలన ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

# మండల డిడిఎన్ఎస్ అధ్యక్షుడుగా చిలుకూరి ఎన్నిక



*నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి మండల ధూప,దీప నివేదన అర్చక సంఘం (డిడిఎన్ఏఎస్) అధ్యక్షుడుగా చిలుకూరి వెంకటనాగమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం నేలకొండపల్లి నందు మండల ధూప,దీప నివేదన అర్చక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ నూతన మండల కార్యదర్శిగా మట్టపల్లి మల్లిఖార్జునశర్మ, కోశాధికారిగా చిలకమర్రి హేమంతాచార్యులు, ప్రచార కార్యదర్శిగా అమరవాది గోపాలాచార్యులు, గౌరవాధ్యక్షుడుగా తుంగతుర్తి కోటేశ్వరశర్మ, గౌరవ సలహాదారుడుగా చల్ల హరినాథ్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా ఇంగువ రామకృష్ణ, పురాణం దివాకరశర్మ, పంతంగి పవన్‌కుమార్‌శర్మ, బిజుమల్ల శ్రీనివాసశర్మ, మట్టపల్లి మణికంఠశర్మ, తేనె బ్రహ్మయ్య, తెలదేవరపల్లి శ్రీనివాసశర్మ, వేదుల సురేష్‌శర్మ, తుల్య శ్రీనివాసశర్మ, జొన్నభట్ల సంతోషశర్మ, మద్దాలి తిరుమల శ్రీనివాసచార్యులు, జొన్నభట్ల శ్రీనివాసశర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశంలో ధూప,దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు మునగలేటి రమేష్‌శర్మ, జిల్లా కన్వీనర్ అన్నావజ్జల ప్రసాద్‌శర్మ, జిల్లా ప్రచార కార్యదర్శి అమంచి సురేష్‌శర్మ, కల్లూరు మండల కమిటీ అధ్యక్షుడు ఇంగువ పూర్ణానందశాస్త్రి, కూసుమంచి మండల కార్యదర్శి ఇంగువ సంగమేశ్వరప్రసాద్, ఖమ్మం రూరల్ మండల కోశాధికారి నందుల ఉదయశర్మ, తిరుమలాయపాలెం మండల కమిటీ అధ్యక్షుడు కురుమేటి రామకృష్ణశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన సన్మానం



*కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:*
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆదివారం శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. డోర్నకల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కాలసుమీర్‌చంద్ జైన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల మనోజ్ కుమార్ జైన్, కాల సుశీల్ కుమార్ జైన్, డోర్నకల్ ఎస్సీ సెల్ చిలుముల సర్వయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుందని, ప్రధానిగా రాహుల్ గాంధీ కావడం తథ్యం అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తద్వారా ప్రజల జీవితాల్లో ఆనందం నెలకొందన్నారు. డోర్నకల్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్నారు. అట్టి చరిత్రను ఏవ్వరు చెరపలేరన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువను వేగవంతంగా పూర్తి చేయాలి

**కాలువ డిజైన్ మార్పు చేసే ప్రయత్నాలను రైతులు ఐక్యంగా వ్యతిరేకించాలి**

*తెదేపా లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి*



*కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:*
సీతారామ ప్రాజెక్టు కాలువను వేగవంతంగా పూర్తి చేయాలని తెదేపా లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు కోరారు. ఆదివారం కామేపల్లిలో ఆయన మాట్లాడుతూ కాలువ డిజైన్ మార్పు చేసే ప్రయత్నాలను రైతులు ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టి ప్రభుత్వం సాగు, త్రాగు నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ విషయమై కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు, రఘునాథపాలెం, డోర్నకల్, తిరుమలాయపాలెం మండల రైతాంగం, ప్రజలుఈ విషయమై ఓట్ల కొరకు వచ్చే నాయకులను నిలదీయాలని అన్నారు. జూలూరుపాడు వరకు వచ్చిన సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాల్వను ముందుకు వెళ్ళకుండా నిలిపివేసి అక్కడ నుంచి తిమ్మారావుపేట వద్ద ఉన్న సాగర్ కాల్వకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. సత్తుపల్లి ప్రాంతానికి సాగునీటిని తరలించేందుకు మంత్రులు, అధికారులు పనిచేస్తున్నట్లుగా ఉందన్నారు. దశాబ్దాలుగా సాగు నీరు లేక ఈ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఏ సాగునీటి ప్రాజెక్టు చూసిన సత్తుపల్లి ప్రాంతానికి ప్రయోజనకరంగా రూపొందిస్తున్నారని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు మొదటిగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం జూలూరుపాడు నుంచి ఏన్కూరు, కామేపల్లి, డోర్నకల్ మండలాల మీదుగా పాలేరు జలాశయం వరకు కాల్వను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# సోమయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం, గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామానికి చెందిన వడ్లకొండ సోమయ్యను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శిరాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. సోమయ్య అనారోగ్యానికి గురై వైద్య సేవలు పొందుతూ నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటుండంతో వారు పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకు న్నారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామ న్నారు. వైద్య సేవల నిమిత్తం రూ. 5వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అదే విధంగాపాతలింగాలలో కాంగ్రెస్ నాయకులు చామంతుల విశ్వనాథం నివాగృహంలో ఉప్పలమ్మతల్లి కార్యక్రమం, గోవింద్రాల బంజరలో ఎంపిటిసి బొడ్డు సునీత లక్ష్మీనారాయణ తండ్రిగృహ ప్రవేశం, గోవింద్రాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు లావుడియా సాయికుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువ రూలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారా యణ, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లుసైదులు, నాయకులు మాలోత్ బావ్‌సింగ్, ఆలోత్ శివ, ఇట్టా శ్రీనివాస్, మాజీ వైఎస్ ఎంపిపి రాయల భాస్కర్‌రావు, నల్లమోతు వెంకట నర్స య్య, అంబడిపూడి సత్యం, మాలోత్ ప్రేమ్‌కుమార్, శంకర్, చింటూ, బి.వెంకటేశ్వర్లు, బీర నరసింహారావు, కొనకంచి నాగేశ్వరరావు, చిన్న నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సుందరయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:*
అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. కమ్యునిస్టు పార్టీ వ్యవస్థాపక నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట మార్గదర్శకుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు ఆదివారం నేలకొండపల్లి, అనాసాగరం, గువ్వలగూడం, ఆరెగూడెం, మూటాపురం, రాయగూడెం తదితర గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. అమరజీవి సుందరయ్య చిత్రపటంకు పలువురు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమిస్తూ సిపిఎం పార్టీని అగ్రభాగాన నిలపడంలో అహర్నివలు కృషి చేసిన మహనీయుఎడు పుచ్చలపల్లి సుందరయ్య అని వారు కొనియాడారు. సుందరయ్య పోరాట స్ఫూర్తితో సిపిఎం శ్రేణులు సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, ఇంటూరి శేఖర్, ఎడ్ల తిరుపతిరావు, నూతలపాటి అప్పారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, మీగడ లింగరాజు, ఏలూరి రంగారావు, మార్తి కొండలరావు, కేవిచారీ, చింతలపాటి భాస్కర్, కొప్పుల జానకి, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి ఆశయ సాధనకు కృషి చేయాలి



*కామేపల్లి, మే 19 ప్రభాతవార్త:*
కమ్యూనిస్టు ఉద్యమనేత, ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య 39వ, వర్ధంతిని కామేపల్లి, పింజరమడుగు, మద్దులపల్లి, జాస్తిపల్లి, ఊటుకూరు, లాల్యతండా తదితర గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పించి ఆయన పోరాట పటిమను, త్యాగనిరతిని కొనియాడారు. పుచ్చలపల్లి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, వేల్పుల శాంతయ్య, రాయల సత్యనారాయణ, ఉప్పతల వెంకన్న, పింజరమడుగు కార్యదర్శి శాఖ కార్యదర్శి కిన్నెర రామచంద్రయ్య, జనార్ధన్, ఎస్‌కె ఉస్సేన్, అడపా రామనాథం, మేడ నాగేశ్వరరావు, సకినాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్కో డ్యాన్స్, అదిరిపోయే స్టెప్పులు

## వివాదస్పదమైన ఎస్పీ రోహిత్ చేష్టలు

## వైరల్ అయిన డిస్కో వీడియో



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
కనిపించే మూడు సింహాలు న్యాయానికి ధర్మానికి... నీతికి ప్రతి రూపాలైతే .... కనిపించని నాలుగో సింహమే రా... పోలీస్ అనేది సినిమాలో డైలాగ్. ఈ డైలాగ్ అత్యంత పాపులర్ అయ్యింది కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎస్పీ బి.రోహిత్ రాజ్ మాత్రం డిస్కో డ్యాన్స్‌లతో అదిరిపోయే స్టెప్పులతో చెవులు ప్రతి ధ్వనించే శబ్దంతో హోరెత్తించి సోషల్ మీడియాలో అదరగొట్టారు. ఈ ఘటన శనివారం పాల్వంచలోని సుగుణ గార్డెన్‌లో చోటు చేసుకుంది. ఫంక్షన్ హాల్‌లో జరిగిన డ్యాన్స్,కచేరీలు, పాటలు, చిందులు సోషల్ మీడియాలో రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ కావడంతో చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉంది. మావోయిస్టులు ఇవి బూటకపు ఎన్నికలు, బూటకపు ప్రజాస్వామ్యం అంటూ లోక్‌సభ ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చారు. పోలీసులు భద్రత నడుమ ఈవిఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. అలాగే ఇతర పోలింగ్ సామాగ్రి, సిబ్బందిని సైతం పోలింగ్ కేంద్రాలకు చేర్చడంలో సఫలీకృతం అయ్యారు. పోలింగ్ అనంతరం అదే రీతిలో స్ట్రాంగ్ రూంలకు మూడంచెల పోలీస్ పహారా నడుమ ఈవిఎం బాక్స్‌లను తరలించారు. కంటిమీద కునుకు లేకుండా అవిశ్రాంతంగా పోలీసులు విధులు నిర్వహించి రాష్ట్ర ఎన్నికల కమీషన్‌చే శభాష్ అనిపించుకున్నారు. అయితే ఇంకా ప్రధాన ఘట్టం అయిన కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కాలేదు. వచ్చే నెల 4న లోక్‌సభ కౌంటింగ్ జరగనుంది. 9వ తేది వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అలాగే ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికల కీలక ఘట్టం ఇంకా ముగియక ముందే ఎస్పీ రోహిత్ రాజ్ తన సిబ్బందితో కలిసి డ్యాన్స్ లేస్తూ, స్టెప్పులు వేయడం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదస్పదంగా మారింది.

ఖమ్మం సీపీ సునీల్‌దత్ మాత్రం ఎన్నికల విధుల్లో సిబ్బందిని, అధికారులను ప్రశంసించడంతో పాటు కౌంటింగ్, ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఉద్బోధించారు. అలాగే పోలీస్ అంటేనే పొలైట్‌నెస్, ఓబీడిఎన్సీ, లయాల్టీ, ఇంటిగ్రేటి, కరేజి, ఎపిసీఎన్సీ అనే పదాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యవస్థగా సీపీ సునీల్‌దత్ సిబ్బందికి తెలియజేశారు.

# ఇక పంచాయతీ పోరు..

## పెరిగిన ఆశావాహుల సందడి

## సిద్ధమవుతున్న నాయకులు,యువత

## రిజర్వేషన్‌పై సమాలోచనలు



**కరకగూడెం,ప్రభాతవార్త:**
పల్లెల్లో పంచాయితీ ఎన్నికల వేడి మొదలైంది. ఆశావహుల సందడి పెరిగింది. ఇటీవలే పార్ల మెంటు ఎన్నికలు జరగగా రాబోయేవి గ్రామ పంచాయతీ ఎన్నికలే కావడంతో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో సహకరించిన నాయకులకు ప్రస్థుతం ఎన్నికల్లో అవకాశాలు లభించనున్నాయి.పంచాయితీ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లలో ఉన్నారు.ఏసమయంలో నైనా నోటిఫికేషన్ వస్తుందనే ఆలోచనలో అధికారులు సిద్ధమై ఉన్నారు.పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో జూన్ 4వ తేదీన ఫలితాలు విడుదల కానున్నాయి.ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా పచ్చజెండా ఊపి ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తుంది.జూన్ చివరివారం లో గ్రామ ప్రథమ పౌరుడి ఎన్నిక కోసం ఎలక్షన్ జరిగే అవకాశం ఉంది.అలాగే జులై మాసం చివరి కల్లా జడ్పిటీసీ.ఎంపీటీసీ స్థానాలకు సైతం ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

**సిద్ధమవుతన్న నాయకులు,యువత**
స్థానిక సంస్థల ఎన్నిల కోసం గ్రామీణ ప్రాంతాల నాయకులు.యువకులు ఇప్పటి నుంచె సమాలోచనలు చేస్తున్నారు.ఏ గ్రామంతో ఏ రిజర్వేషన్ వస్తుందోనని సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు.పాత రిజర్వేషన్ ఉంటుందా లేదా,మార్పు జరుగుతుందా అని బేరీజు వేసుకుంటున్నారు. రిజ ర్వేషన్ల వారీగా ఎవరైతే బాగుంటుదోనని పేర్లను ఖరారు చేసే పనిలో పార్టీల నాయకత్వం కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇప్పటి నుంచే ఆశావాహులు రంగంలోకి దిగుతున్నారు.ఆర్దికంగా ఉన్న నాయకులను నిలబెట్టేందుకు పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి.కరకగూడెం మండలంలో 16 పంచాయితీలు ఉన్నాయి.గత ఎన్నికల్లో ఒకటి రెండు మినహా అన్నీ అప్పుడు అదికారంలో ఉన్న బిఆర్ఎస్‌పార్టీ కైవసం చేసుకోగా,ప్రస్తుతం పంచాయితీల్లో అధికారుల పాలన కొనసాగుతుంది.




**అధికారపార్టీ మద్దతు ఉంటేనే గెలుపు**
రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని,ఆపార్టీ నుంచే టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తి ముఖ్యమని,పార్టీ కాదని మరికొందరు వాదిస్తున్నారు.ఏ పార్టీ తరపున ఎవరికి పోటీ ఉంటుందో ఇప్పటి నుంచే గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించటంతో పల్లెల్లో ఇప్పటి నుంచే ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.మరి కొందరు రిజర్వేషన్ అనుకూలిస్తే సర్పంచ్ నీకు,ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు.ఏదీ ఏమైనా పార్లమెంట్ ఎలక్షన్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల సమరం ఉండడంతో గ్రామాల్లో ఓటర్లకు ఇక పండగేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి: సిఐటియు

**భద్రాచలంక్రైం ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో బ్రహ్మాచారి మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు పార్లమెంట్ ఎన్నికల్లో నిమగ్నమైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కార్మిక సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని సిఐటియు విజ్ఞప్తి చచేసింది. లేనియెడల పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొఆన్నరు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు కాపుల రవికుమార్ అధ్యక్షత వహించగా సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి, పి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్రసాములో చర్ల విద్యార్థుల ప్రతిభ

**చర్ల ప్రభాతవార్త:**



వరల్డ్ యూనియన్ సిలంబం(కర్రసాము) ఫెడరేషన్ వారు విజయవాడలో మే 17, 18,19న నిర్వహించిన ఏషియన్(ఎషియన్) ఛాంపియన్ షిప్ సిలంబం(కర్రసాము) పోటీలలో, సింగిల్ స్టిక్ విభాగంలో, రెండవ స్థానంలో గురుదేవ్ విద్యాలయం చర్ల విద్యార్థులు పథకాల పంట పండించారు. సింగిల్ స్టిక్ విభాగంలో సిహెచ్.దేవి భవ్యశ్రీ, ఎం.నిత్య నందిత, ఎస్‌కే.తహీర మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. అదేవిధంగా టి.సాహితీ, బి.మాధురి బ్రాంజ్ మెడల్స్ సాధించారు. శిక్షకురాలు మామిడి హారిక ఆధ్వరనంయలో పీటీటీ రాజ్ కుమార్, సుధాకర్‌ల సహకారంతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇంతటి విజయానికి కారణమైన శిక్షకురాలు మామిడి హారికకి సహాయకులు పీఈటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్‌జీవీ ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వీ.సుబ్రహమణ్యం, జి.శ్రీనివాస్, ఎంఈఓ ఝుంకీ లాల్, పట్టణ ప్రజలు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సుందరయ్య స్ఫూర్తితో పోరాడుతాం

### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**చర్ల ప్రభాతవార్త:**



చర్ల మండలం చిన్న మెడిసిలేరు జోన్ పరిధిలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉడుగుల షారోను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా సుందరయ్య వర్ధంతి సందర్భగా వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ ఆ గ్రామంలోని సీనియర్ ఉబ్బ బుజ్జి చేత ఆవిష్కరణ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి మాట్లాడుతూ.. కూలీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి కూలి సంఘాన్ని ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులుగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు శ్యామల చంద్రం, ఇరప ముత్తయ్య, బుటారి నాగ రత్నం, శాఖ సభ్యులు సావిత్రి, చిలకమమ్మ రాజ్యం, దుర్గ పాల్గొన్నారు.